RNI No: TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 225 పేజీలు - 09 మంగళవారం 08 జులై 2025

## జూబ్లీహిల్ గెలుపు కోసం కృషి చేస్తాం: బిజెపి చీఫ్

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై7:** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తమకు సవాల్ లాంటిదని భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. అయితే ఇక్కడ గెలుపు లక్ష్యం తమ వ్యూహాలు ఉంటాయని అన్నారు. బలమైన ప్రతిపక్షం ఉంటే ఉపఎన్నికల్లో అధికార పార్టీ గెలవదన్నారు. గతంలో స్థానిక సంస్థల ఎన్నికలపై భాజపా ఫోకస్ చేయలేదని చెప్పారు. ఈసారి దృష్టి సారిస్తామని.. 25 రోజుల్లో పూర్తిస్థాయి రాష్ట్ర కమిటీని ప్రకటిస్తామని తెలిపారు. రాష్ట్ర కమిటీ కూర్పుపై ముఖ్య నేతలతో చర్చిస్తామని చెప్పారు. అందులో అన్ని సామాజికవర్గాలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. భాజపాలో వర్గాలేమీ లేవని.. అందరం పార్టీ లైన్‌లో కలిసికట్టుగా వెళ్తామని వివరించారు. జూబ్లీహిల్స్‌లో బలమైన అభ్యర్థిని రంగంఓలకి దింపుతామని అన్నారు. ఎట్టి పరిస్తితుల్లోనూ గెలుపు లక్ష్యంగాపనిచేస్తామని అన్నారు.



## భారత్, పాక్‌ను ఒకే త్రాసులో తూకం వేయలేం

• ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ



**తొలి అక్షరం/జమ్ము కశ్మీర్, జులై 07:** జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు పొరుగుదేశం పాకిస్థాన్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.బ్రెజిల్‌లో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించారు. పాక్ ఉగ్రవాద

మిగతావి 2లో

## ట్రంప్ హెచ్చరిక..

- బ్రిక్స్ దేశాలపై 10శాతం అదనపు సుంకం



**తొలి అక్షరం/వాషింగ్టన్ :జులై 07:** భారత్, చైనా, రష్యా, బ్రెజిల్ ఇతర దేశాలతో కూడిన బ్రిక్స్ వేదికపై అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ విరుచుకుపడ్డారు. బ్రిక్స్ అమెరికా వ్యతిరేకతను ప్రదర్శించింది. దీనిని పరిగణనలోకి తీసుకుంటున్నాం, ఇక బ్రిక్స్ అనుకూల దేశాలన్నింటిపైనా 10 శాతం అదనపు సుంకాలు విధిస్తామని

మిగతావి 2లో





## ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటాలి

●వనం పెంచితేనే మనం క్షేమంగా ఉంటాం ●వనమహోత్సవ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై7:** ప్రతి ఒక్కరూ విధిగా రెండు మొక్కలు నాటాలని, తల్లిలా వాటిని కాపాడడం వల్ల రాష్ట్రం పచ్చదనం సంతరించుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వనం పెంచితేనే మనం క్షేమంగా ఉండగలుగుతామని చెప్పారు. రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బొటానికల్ గార్డెన్స్‌లో రుద్రాక్ష మొక్కనాటి వనమహోత్సవం కార్యక్రమాన్ని సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రెండు మొక్కల చొప్పున నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రధానంగా తల్లులు మొక్కలు నాటితే తమ పిల్లలను చూసుకున్నట్లే జాగ్రత్తగా చూసుకుంటారని చెప్పారు. పిల్లలు కూడా తమ తల్లుల పేరుమీద మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. వెనుకబడిన తరగతులకు మహిళలను ఆర్థికంగా ఎదగడమే తమ లక్ష్యమన్నారు. మహిళలు ఆర్థికంగా రాణిస్తేనే వారికి ఇంటితోపాటు రాష్ట్రంలో, దేశంలో ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు. వారు ఆత్మ గౌరవంతో రాణిస్తే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో ప్రతి తల్లి తమ ఇంట్లో రెండు మొక్కలు పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. వనం పెంచితేనే మనం క్షేమంగా ఉంటామన్నారు. తల్లులు మొక్కలు నాటితే పిల్లలను చూసుకున్నట్లే జాగ్రత్తగా సంరక్షిస్తారని చెప్పారు. పిల్లలు కూడా తమ తల్లుల పేరు మీదుగా మొక్కలు నాటి రక్షించాలని పేర్కొన్నారు. మహిళా సంఘాలతో బస్సులు కొనుగోలు చేయించి..

మిగతావి 2లో



## ఉమ్మడి జిల్లాలకు పార్టీ ఇన్‌చార్జీల నియామకం

పేర్లను ప్రకటించిన పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై7:** సంస్థాగత నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసేందుకు ఉమ్మడి జిల్లాల వారీగా ఇంఛార్జ్‌లను టీ-పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నియమించారు. సోమవారం జిల్లా ఇంఛార్జ్‌లతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీ-పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, 10 ఉమ్మడి జిల్లాల ఇంఛార్జ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విధి విధానాలను మీనాక్షి వెల్లడించారు. త్వరలో

మిగతావి 2లో

## ఢిల్లీ పర్యటనలో బిజీగా సిఎం రేవంత్

●కేంద్రమంత్రి మన్సూఖ్‌తో భేటీ

●క్రీడా యూనివర్సిటీ తదితర అంశాలపై చర్చ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జులై 07:** ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజీబిజీగా ఉన్నారు. కేంద్ర క్రీడలు, కార్మికశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. తెలంగాణలో క్రీడా యూనివర్సిటీ-, ఖేలో ఇండియాపై చర్చించి నట్లు- సమాచారం. తెలంగాణ వేదికగా అనేక క్రీడలు నిర్వహించాలని కేంద్ర క్రీడా శాఖ మం త్రికి వినతి చేశారు. రాష్ట్రంలో క్రీడలకు ఏ విధంగా ప్రాచుర్యం కల్పిస్తున్నా మనే విషయాన్ని తెలిపారు. క్రీడలు సంబంధించి అనేక స్టేడియ ంలతో పాటు వివిధ రకాల ఏర్పాట్లు- చేస్తున్న ట్లు- కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో కూడా పలు అంశాలపై కేంద్రమంత్రికి ముఖ్య మంత్రి పలు వినతి పత్రాలను అందజేశారు. జాతీయ, అంతర్జాతీయ క్రీడల నిర్వహణకు తెలంగాణలో మౌలికంగా వసతులు ఉన్నాయని.. అలాగే

మిగతావి 2లో

## కెసిఆర్... తెలంగాణ జాగీరా..?

☛ఎందుకీ అహంకారం అంటే బండి ప్రశ్న

☛మీడియాపై దాడి చేస్తే సహించమని హెచ్చరిక



**తొలి అక్షరం/జగిత్యాల,జూలై7:** తెలంగాణ కేసీఆర్ జాగీరా అంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. కేసీఆర్ కొడుకు కెటిఆర్‌కు అహంకారం తగ్గలేదన్నారు. అధికారం పోయినా నిజాలు గుర్తించకుండా ఇంకా అహంకారం ప్రదర్శిస్తే కుదరదని అన్నారు. వాడు వీడు అని తిడితే కేసీఆర్ కుటు ంబం కార్లను కూడా తిరగనివ్వమన్నారు. రాధాకృష్ణ రాసింది ముమ్మాటికీ వాస్తవమని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఆంధ్రజ్యోతి సంస్థలపై బీఆర్‌ఎస్ శ్రేణులు దాడులు చేసే అవకాశం ఉన్నట్లు వచ్చిన వార్తలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. సోమ వారం మీడియాతో మాట్లాడుతూ.. ఆంధ్రజ్యోతి రాసిన కథనం వాస్తవమని.. అన్నారు. తెలంగాణకు ముందు తెలంగాణ తరువాత కేసీఆర్ కుటుంబ ఆస్తులు ఎంత అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబానికి వేలకోట్ల ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయన్నారు.

మిగతావి 2లో

## అబద్దాలతో సిఎం కాలక్షేపం

☛ఆరు గ్యారెంటీలను మరచిన ప్రభుత్వం

☛ఇటువంటి సిఎంను గతంలో ఎప్పుడూ చూడలే

☛బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్





**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై7:** సీఎం రేవంత్ రెడ్డి అన్నీ అబద్ధాలే మాట్లాడుతున్నారని బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మరోమారు విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పారని.. అవి చేయ లేదని చెప్పారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఉమ్మడి మెదక్ జిల్లాలకు చెందిన పలు పార్టీల నేతలు.. బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి కోతలు సరిపోవని.. కర్రు కాల్చి వాతలు పెట్టాలన్నారు. ఆ విధంగా మీరందరూ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.గతంలో

మిగతావి 2లో

## పేదల సంక్షేమం లక్ష్యంగా పథకాలు

- పదేళ్లలో పేదలను విస్మరించిన కెసిఆర్
- సొంత ప్రయోజనాలు కాపాడుకున్న నేత
- జుక్కల్ పర్యటనలో మంత్రి కోమటిరెడ్డి



**తొలి అక్షరం/నిజామాబాద్,జూలై7:** తెలంగాణ లో అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శమని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

మిగతావి 2లో

## భారత్, పాక్‌ను ఒకే త్రాసులో తూకం వేయలేం

(మొదటి పేజీ తరువాయి)

మద్దతుదారని, భారత్ ఉగ్రవాద బాధిత దేశమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ రెండింటినీ ఒకే త్రాసులో తూకం వేయలేమన్నారు. 'పాకిస్థాన్ ఉగ్రవాదులకు మద్దతుగా నిలుస్తోంది. భారత్ మాత్రం ఉగ్రవాద బాధితురాలిగా ఉంది. ఈ రెండింటినీ ఒకే త్రాసులో తూకం వేయలేం' అని ప్రధాని పేర్కొన్నారు. ఉగ్రవాదులకు మౌనంగా మద్దతు ఇవ్వడం కూడా ఆమోదయోగ్యం కాదని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడిని ఖండించడంలో భారతదేశానికి మద్దతుగా నిలిచిన దేశాలకు ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు. **పహల్గాం ఉగ్రదాడిని ఖండించిన బ్రిక్స్..** బ్రెజిల్‌లోని రియో డీ జెనీరలో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరుగుతోంది. ఈ సదస్సుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడిని బ్రిక్స్ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఉగ్రదాడులు ఎక్కడ జరిగినా ముక్త కంఠంతో ఖండిస్తున్నామని, టెర్రరిజం ఏ రూపంలో ఉన్న వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశాయి. ఐక్యరాజ్య సమితి గుర్తించిన ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. ఈ మేరకు 'రియో డీ జెనీరో డిక్లరేషన్'ను సభ్యదేశాలు విడుదల చేశాయి.'ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా వ్యతిరేకిస్తున్నాం. క్రాస్ బార్డర్ టెర్రరిజంతోపాటు ఉగ్రమూకలకు నిధులు అందిస్తూ, ఆశ్రయం కల్పించడాన్ని ఖండిస్తున్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో కలిసికట్టుగా ముందుకు వెళ్తాం. ఐక్యరాజ్య సమితి గుర్తించిన ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థల పట్ల కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం' అని అందులో పేర్కొన్నాయి. అయితే ఈ తీర్మానంలో ఎక్కడా పాకిస్థాన్ పేరు ప్రస్థావించలేదు.

## ట్రంప్ హెచ్చరిక..

(మొదటి పేజీ తరువాయి)

ట్రంప్ హెచ్చరించారు. అమెరికా వ్యతిరేకతను ప్రదర్శించే ఏ దేశంతో కలిసి తిరిగే ఏ దేశం అయినా అమెరికా వ్యతిరేక దేశంగానే భావించి తాము తగు కఠిన చర్యలు తీసుకుంటామని ట్రంప్ హెచ్చరించారు. తమ ట్రూత్ సోషల్ మీడియా ద్వారా ట్రంప్ స్పందించారు.బ్రిక్స్ సంయుక్త తీర్మానం వెలువడిన తక్షణమే ట్రంప్ తీవ్రస్థాయి స్పందన వెలుగులోకి వచ్చింది. బ్రిక్స్‌లో భారతదేశం కూడా ఉండటం, బ్రెజిల్‌లో జరిగిన సదస్సులో ప్రధాని మోడీ ఆలోచనలకు అనుగుణంగానే సంయుక్త తీర్మానం వెలువడటం, అమెరికా సుంకాల జోరును ఇందులో తప్పుపట్టడం జరిగింది. ఈ దశలో అదనపు పది శాతం టారీఫ్‌ల జాబితాలో భారతదేశం కూడా ఉంటుందా? త్వరలో కుదిరే భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందం భవిత ఏమిటనేది ఇప్పుడు కీలకం అయింది.

## ఉమ్మడి జిల్లాలకు పార్టీ ఇన్‌చార్జీల నియామకం

(మొదటి పేజీ తరువాయి)

గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీల నిర్మాణం ఉంటుందని చెప్పారు. వెంటనే రంగంలోకి దిగాలని ఏఐసీసీ ఇంఛార్జ్ ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను టీ-పీసీసీ చీఫ్ నియమించిన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా ఉమ్మడి జిల్లా ఇంఛార్జ్‌లను టీ-పీసీసీ చీఫ్ ప్రకటించారు. ఉమ్మడి జిల్లాల ఇంఛార్జ్‌లుగా వంశీచంద్ రెడ్డి - ఖమ్మం, సంపత్ కుమార్ - నల్లగొండ, అడ్లూరి లక్ష్మణ్ - వరంగల్,పొన్నం ప్రభాకర్ - మెదక్, జగ్గారెడ్డి - హైదరాబాద్, కుసుమ కుమార్ - మహబూబ్‌నగర్, అనీల్ యాదవ్ - ఆదిలాబాద్, అద్దంకి దయాకర్ - కరీంనగర్, అజ్మతుల్లా హుస్సేన్ - నిజామాబాద్‌కు నియమితులయ్యారు.

## నాకు కేటాయించిన శాఖలన్నీ ఆగమైనవే

- గత పదేళ్లలో అవినీతితో దోచుకున్నారు
- మంత్రి వాకిటి శ్రీహరి అసక్తికర వ్యాఖ్యలు

**తొలి అక్షరం/కరీంనగర్,జూలై7:** తనకు కేటాయించిన శాఖలపై మంత్రి వాకిటి శ్రీహరి ఆశ్చర్యర వ్యాఖ్యలు చేశారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఆగమైన శాఖలను తనకు ఇచ్చారని అన్నారు. ఐదు శాఖలూ ఆగమాగంగానే ఉన్నాయన్నారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. 'ఇది అదృష్టమో.. దురదృష్టమో తెలియదు. పశుసంవర్ధక శాఖ గందరగోళంగా ఉంది. యువజన సర్వీసులు ఇస్తే నేనేం చేసుకోవాలి? గొర్రెలు, బర్రెలు ఇస్తే ఏం చేసుకోవాలి?అని అన్నారు. ఈ శాఖల్లో ఎంతగా అవినీతి జరిగిందో ప్రజలకు తెలియంది కాదు. ఇప్పుడీ శాఖలను సంస్కరించాలా లేక..అభివృద్ధి చేయాలా అన్నది కూడా సమస్యగానే ఉందన్నారు. అయితే ఇవి సంస్కరించుకుంటూనే ముందుకు వెళ్లాల్సిఉందన్నారు. ఆయన ఈ వ్యాఖ్యలుచేస్తున్నప్పుడు మంత్రి పొన్నం కూడా వేదికపైనే ఉన్నారు. అంతకు ముందు కరీంనగర్‌లో క్రీడా పాఠశాలలో ఏర్పాటు- చేసిన సభలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. క్రీడా పాఠశాలల అంతర్గత పోటీలు నిర్వహిస్తామని వెల్లడించారు. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు చేస్తామన్నారు. కబడ్డీ, హ్యాండ్ బాల్ కోర్టుల ఏర్పాటు-కు చర్యలు తీసుకుంటామని చెప్పారు. హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్‌లో క్రీడా పాఠశాలలు ఏర్పాటు- చేస్తామన్నారు. కరీంనగర్ క్రీడా పాఠశాలను ఇంటర్ వరకు అప్‌గ్రేడ్ చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మంత్రి పొన్నం తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆర్టీసీలో అద్దెకు తీసుకున్నాం. స్వయం సహాయక సంఘాల్లో కోటి మందిని చేర్చాలని లక్ష్యం పెట్టుకున్నాం. ఒకప్పుడు సోలార్ పవర్ ప్రాజెక్టులు అంబానీ, అదానీ వంటి వారే ఏర్పాటు చేసేవారు. రాష్ట్రంలో మహిళలు ఈ ప్రాజెక్టులు ఏర్పాటు చేసే అవకాశం కల్పిస్తున్నాం. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం మహిళలను చిన్నచూపు చూసింది. ఐదేళ్ల పాటు రాష్ట్ర మంత్రివర్గంలో ఒక్క మహిళకు కూడా చోటు- ఇవ్వలేదు. రాజీవ్‌గాంధీ తెచ్చిన మహిళా రిజర్వేషన్ల బిల్లు వల్లే మహిళలు అవకాశాలు అందిపుచ్చుకుంటున్నారని అన్నారు. భవిష్యత్తులో వారికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చి గెలిపించే బాధ్యత కూడా తీసుకుంటామని రేవంత్‌రెడ్డి తెలిపారు. జీవ వైవిధ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని మంత్రి కొండా సురేఖ అన్నారు. మొక్కలు నాటి వాటిని రక్షిస్తేనే మానవాళికి మనుగడ ఉంటుందని చెప్పారు. దీంతో తర్వాత తరాలకు కూడా ఉపయోగం ఉంటు-ందని తెలిపారు. వన మహోత్సవాన్ని ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో మంత్రి కొండ సురేఖ, స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, నాగర్ కర్నూల్‌ఎంపీ మల్లు రవి తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. యూనివర్సిటీలోని అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున మహిళలను తరలించారు.

## కెసిఆర్... తెలంగాణ జాగీరా..?

(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్ కుటుంబం తెలంగాణ ఉద్యమంలో ఎన్ని లాఠీ దెబ్బలు తిన్నదంటూ కేంద్రమంత్రి ప్రశ్నల వర్షం కురిపించారు. నా కుమారుడు కాస్ట్లీ బట్టలు వేసుకుంటే కేటీ-ఆర్ ఓర్వలేక పోయారు. నా కుమారుడు స్థాయి కంటే కేటీఆర్‌ది తక్కువ స్థాయి. కేసీఆర్ ఉద్యమం చేయకపోయినా ఆంధ్రజ్యోతి రాసింది. కేసీఆర్ తాగి ఫామ్‌హౌస్‌లో పడుకుంటే ఉద్యమాన్ని మీడియా నడిపింది. అప్పుడు ఆంధ్రజ్యోతి మంచిది అయింది. ఇప్పుడు చెడ్డది అయిందా. తెలంగాణ రావాలని కేసీఆర్‌కు మద్దతు తెలిపిన ఏబీఎన్ మీద దాడి చేసి చూడు నీ బీఆర్ఎస్ భవన్‌ను ఏం చేస్తామో తెలుస్తుంది' అంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారు. దాడి చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. బీఆర్ఎస్‌కు ఛానల్ ఉందని.. ఆ ఛానల్‌కు చుక్కలు చూపిస్తామంటూ వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని స్థాయిలో ఉందని కేంద్రమంత్రి బండి విరుచుకుపడ్డారు. కాంగ్రెస్‌కు కేసీఆర్ కుటుంబం మీద ఎందుకు అంత ప్రేమ ఉందని నిలదీశారు. కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్టు చేయడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు ఈ వ్యవహారంపై బీజేపీ నూతన అధ్యక్షులు రామచందర్ రావు కూడా స్పందించారు. బీఆర్ఎస్ నేతలు బరితెగించి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మీడియా సంస్థలపై దాడి చేశారో ఖబడ్దార్.. టీ- న్యూస్ అంతు చూస్తామంటూ హెచ్చరించారు.

## అబద్దాలతో సిఎం కాలక్షేపం

(మొదటి పేజీ తరువాయి)

చాలా మంది ముఖ్యమంత్రులను చూశామని.. కానీ ఇలాంటి ముఖ్యమంత్రిని తాను చూడలేదంటూ రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డిది నోరా లేకుంటే మోరీనా అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ముందు పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. రుణ మాఫీ లేదు.. రైతు బంధు లేదంటూ రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదని ఎద్దేవా చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లు- గెలుస్తామని సీఎం రేవంత్ రెడ్డి అంటు-న్నారని.. అందుకే వందనా నీ బొందనా అని తాను స్పందించానని కేటీ-ఆర్ చెప్పారు. ఇది కోతల ప్రభుత్వమంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అభివర్ణించారు. తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి ఆ కుర్చీలో కూర్చున్నారంటేనే.. అందుకు కేసీఆరే కారణమన్నారు. కేసీఆర్, టీఆర్ఎస్ లేకపోతే.. గులాబీ జెండా ఎగరకుంటే.. తెలంగాణ వస్తుండేనా అని కేటీ-ఆర్ ప్రశ్నించారు. ఆ విషయం రేవంత్ రెడ్డికి తెలియదా అంటూ సందేహం వ్యక్తం చేశారు. పదేళ్ల పాటు- తాము సైతం అధికారంలో ఉన్నామన్నారు. కానీ తాము ఈ విధంగా ఎగిరెగిరి పడలేదన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో ఆరాచకాలను ఈ సందర్భంగా కేటీఆర్ వివరించారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అంటూ సీఎం రేవంత్ రెడ్డిని కేటీ-ఆర్ సూటిగా ప్రశ్నించారు. సిద్దిపేట అంటే పందులు గుర్తుకు వచ్చేవి.. మెదక్ అంటే గాడిదలు గుర్తుకు వస్తాయని హరీష్ రావు చెప్పారు.. సిద్దిపేటలో పందులు మాయం అయ్యాయి కానీ మెదక్‌లో మాత్రం ఇంకా కొన్ని గాడిదలు ఉన్నాయి.. వాటి సంగతిని బీఆర్ఎస్ కార్యకర్తలు చూసుకుంటారు.. రేవంత్ రెడ్డికి కర్రు కాల్చి వాత పెట్టాల్సిన సమయం వచ్చింది. రేవంత్ రెడ్డి లాంటి లేకి ముఖ్యమంత్రిని ఇప్పటివరకు చూడలేదు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గ్రామాల్లో తిడుతున్న తిట్లు- ఇప్పటిదాకా చరిత్రలో ఏ ముఖ్యమంత్రిని తిట్టలేదు. సిగ్గు శరం ఉన్నోడు అయితే ఈపాటికి బకెట్ నీళ్లలో మునిగి ఆత్మహత్య చేసుకునేవాడు. రేవంత్ రెడ్డికి సిగ్గు,శరం, మానం, ఇజ్జత్ లేదు కాబట్టే పట్టించుకోవడం లేదు.. రెండు లక్షల వరకు రుణాలను మాఫీ చేస్తానని ఎన్నికల ప్రచారంలో చెప్పి అధికారంలోకి రాగానే రేవంత్ రెడ్డి ప్లేటు- ఫిరాయించాడు. రూ. 50 వేల కోట్ల రూపాయల రుణమాఫీని రూ. 12 వేల కోట్లకు మాత్రమే పరిమితం చేసిండు. కానీ మొత్తం రుణమాఫీ చేశానని గప్పాల్ కొట్టు-కుంటు-న్నాడు.. కెసిఆర్ బిచ్చమేసినట్టు- ఒక్క పంటకే ఎకరాకు పదివేలు ఇస్తున్నాడని.. నేను అధికారంలోకి వస్తే రెండు పంటలకు ఎకరాకి 15000 రైతు భరోసా ఇస్తానని చెప్పి అన్నదాతలను రేవంత్ నిలువునా మోసం చేశాడు.. అత్తకు నెలకు 4000, కోడలకు నెలకు 2500 ఇస్తానని మాటతప్పిండు.. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇప్పుడు 100 సీట్లు- గెలుస్తామని చెప్పుకుంటున్నాడు.. అందుకే వంద కాదు వాని బొంద అన్నా.. ఢిల్లీకి పోతే దొంగల్లాగా చూస్తున్నారు, చెప్పులు ఎత్తుకుపోయే దొంగల్లాగా చూస్తున్నారని ఎవరైనా ముఖ్యమంత్రి చెప్పుకుంటాడా?.. ఎన్టీఆర్ ,చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి ,రోశయ్య, కేసీఆర్ లాంటి ముఖ్యమంత్రులను చూసిన ప్రజలు రేవంత్ రెడ్డిని చూసి ఛీ అనుకుంటున్నారు.. రేవంత్ రెడ్డి నోరు విప్పితే డ్రైనేజీ కంపు, గబ్బు మాటలు, గబ్బు వ్యవహారాలు.. తెలంగాణ తెచ్చిన కేసీఆర్ గురించి ఇష్టం వచ్చినట్టు- మాట్లాడడం న్యాయమా?.. తెలంగాణ సీఎం కుర్చీలో కూర్చునే భాగ్యం రేవంత్ రెడ్డికి రావడానికి కారణం కేసీఆర్ కాదా?అన్నారు. కెసిఆర్, బీఆర్ఎస్ లేకపోతే గులాబీ జెండా ఎగరకపోతే ఇవాళ తెలంగాణ వచ్చేదా?.. హరీష్ రావు దగ్గర రేవంత్ రెడ్డి శిష్యరికం చేసిండు. హరీష్ రావు మంత్రి అయినప్పుడు ఇదే తెలంగాణ భవన్ ముందు రేవంత్ డ్యాన్సులు కూడా చేశాడు. మేము అధికారంలో ఉన్న పదేళ్లు రేవంత్ రెడ్డి లాగా లేకి పనులు చేయలేదు. ప్రతిపక్షాల మీద అడ్డమైన కేసులు పెట్టలేదు. ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలను పోలీసులతో కొట్టియ్యలేదు.. నర్సింగ్ అనే బీఆర్ఎస్ కార్యకర్త ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెడితే పోలీసులు అక్రమంగా తీసుకెళ్లి తీవ్రంగా హింసించారు. ఇందిరమ్మ రాజ్యమంటే ఇదేనా ?కేసులు పెట్టు-డు, రోకలిబండ ఎక్కించుడు, ఇష్టం వచ్చినట్టు- కొట్టు-డు, భావ ప్రకటన స్వేచ్ఛ లేకుండా ముఖ్యమంత్రిని పొగడమే పనిగా పెట్టు-కోవాలా? ఇదేనా ఇందిరమ్మ రాజ్యం?.. ఇచ్చిన హామీలను అమలు చేసినప్పుడు ముఖ్యమంత్రిని కచ్చితంగా ప్రజలే పొగుడుతారు.. తెలంగాణ మీద కక్ష చూపించకుండా, ప్రతిరోజు తెలంగాణ జాతిని అవమానించకుండా, కేసీఆర్ గారి కంటే తెలంగాణకు ఎక్కువ మంచి చేస్తే తప్పకుండా రేవంత్ రెడ్డి గురించి నాలుగు మంచి మాటలు ప్రజలు చెబుతారు.. లేకుంటే బరాబర్ రేవంత్ రెడ్డిని నిలదీస్తారు. తెలంగాణ రక్తంలోనే తిరుగుబాటు- స్వభావం ఉంటు-ంది. మూడున్నర సంవత్సరాలు ఇంకా అధికారంలో ఉండే పార్టీని ఛీ కొట్టి ప్రతిపక్ష పార్టీలోకి రావడం అంటే మామూలు విషయం కాదు.పూర్వ మెదక్ జిల్లా నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న అందరికి హృదయపూర్వక స్వాగతం.. పూర్వ మెదక్ జిల్లాలోని 10 నియోజకవర్గాలు, అన్ని పార్లమెంట్ స్థానాలు, మూడు జిల్లా పరిషత్ లను బీఆర్ఎస్ కచ్చితంగా గెలుస్తుందన్న విశ్వాసం నాకు ఉంది.. బీఆర్ఎస్ కార్యకర్తలకు నేను, హరీష్ రావు గారు అండగా ఉంటాం.. హరీష్ రావు గారి నాయకత్వంలో తిరిగి జిల్లాలో బీఆర్ఎస్ జెండా సగర్వంగా ఎగురుతుంది. మళ్లీ కెసిఆర్ గారు ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టే వరకు మనమందరం కష్టపడదామని' కేటీ-ఆర్ తెలిపారు.

## పేదల సంక్షేమం లక్ష్యంగా పథకాలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ పథకాలు పేదలకు చేరడంతో వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని అన్నారు. గతంలో లాగా కాకుండా పేదలకు నేరుగా పథకాలు అందుతున్నాయని అన్నారు. నిజామాబాద్ జిల్లా కామారెడ్డి జుక్కల్ నియోజక వర్గంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన..పక్కనే కేసీఆర్ ఫార్మ్ హౌస్ ఉన్నా ఈ ప్రాంతం అభివృద్ధి జరగలేదని విమర్శించారు. డబుల్ బెడ్ రూంలు..దళితుణ్ణి సీఎం చేస్తానని నమ్మించి కేసీఆర్ పదేళు మోసం చేశారని ఫైర్ అయ్యారు. సొంత కుటుంబం బాగు చూసుకున్న కెసిఆర్,ప్రజల బాగోగులను విస్మరించారని అన్నారు. ఉద్యోగాలు ఇస్తానన్న కేసీఆర్ గత పదేళ్లు.. తన కుటుంబ సభ్యులకు మాత్రమే కొలువులు ఇచ్చుకున్నారని అన్నారు. రేవంత్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ సంవత్సరంలోపే 60 వేల ఉద్యోగాలు ఇచ్చింది. రానున్న రెండేళ్లలో 2 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మిస్తాం. తెలంగాణ స్కీంలు దేశానికి ఆదర్శం. హరీష్ రావువి తప్పుడు ప్రచారాలు. ఇది పేదల ప్రభుత్వం అన్నారు. వెనుకబడ్డ జుక్కల్ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తాం. జుక్కల్ నియోజక వర్గంలో రూ.165 కోట్లతో పూర్తి స్థాయి రోడ్లు నిర్మిస్తాం. వెనుకబడ్డ జుక్కల్ నియోజక వర్గం అభివృద్ధి అయితేనే నిజమైన అభివృద్ధి జరిగినట్లు అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి భాగోలేకపోయినా అభివృద్ధి పనులు చేస్తున్నాం. విద్యా, వైద్యంపై దృష్టిపెట్టాం. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పని చేస్తుంది. సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ సహకారంతో లెండి, నాగమడుగు ప్రాజెక్టుల పనులు పూర్తి చేస్తాం. 9 రోజుల్లో 9 వేల కోట్ల రైతు భరోసా ఇచ్చాం. నియోజక వర్గంలో వారం రోజుల్లో రూ. 20 కోట్ల వ్యయంతో 6 సబ్ స్టేషన్లు మంజూరు చేస్తామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు. బిఆర్ఎస్ నేతలు విమర్శలుమానాలని లేకుంటే ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. అదేపనిగా విమర్శలు చేస్తే వారి అరాచకాలు ప్రజలు మరచిపోరని అన్నారు. అందుకే వారు ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదన్నారు. వివిధ స్కామ్‌లు చేసి ప్రజలను, తెలంగాణను దగా చేశారని అన్నారు.

## ఢిల్లీ పర్యటనలో బిజీగా సిఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)



2002- 2003లో జరిగి ఏషియన్ గేమ్స్‌కు సంబంధించి ఆనాడు ఏ విధంగా హైదరాబాద్ వేదికగా మారిందనే విషయాన్ని కేంద్రమంత్రికి తెలియజేశారు. క్రీడా పరంగా రాష్ట్రాన్ని ఏ విధంగా ముందుకు తీసుకెళ్తున్నామనే విషయాన్ని కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయకు సీఎం వివరించినట్లు- తెలుస్తోంది. ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి పలువురు అధికా రులు పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం మరికొంత మంది కేంద్ర మంత్రులతో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అవనున్నట్లు- తెలుస్తోంది. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించనున్నట్లు- సమాచారం.

## ఆస్పత్రుల ఆధునీకరణకు నిర్ణయం

- అధికారులతో సమీక్షలో మంత్రి దామోదర



**తొలి అక్షరం/హైదరాబాద్, జులై 07:** తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయడంపై మరింత దృష్టి సారించింది. ముఖ్యంగా కొత్తగా నిర్మితమవుతున్న టిమ్స్ హాస్పిటల్స్‌తో పాటు- వరంగల్ సూపర్ స్పెషాలిటీ- హాస్పిటల్‌కి అత్యాధునిక వైద్య పరికరాలు, డయాగ్నస్టిక్ ఎక్విప్‌మెంట్, ఫర్నీచర్ కొనుగోలుకు సంబంధించి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ కీలక ఆదేశాలు జారీ చేశారు. సోమవారం సచివాలయంలో వైద్యశాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టు-కొని కొత్త -టె-క్నాలజీతో కూడిన ఎక్విప్‌మెంట్ కొనుగోలు చేయాలని సూచించారు. పేషెంట్లు- అధిక సంఖ్యలో వచ్చే నేపథ్యంలో, వారి అవసరాలకు తగ్గట్లు-గా ఫర్నీచర్, మెడికల్ పరికరాలు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ఎక్కువగా వ్యాపిస్తున్న తరుణంలో, పేషెంట్ల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున, మెడిసిన్ నిల్వలు ముందుగానే సిద్ధంగా ఉంచాలని మంత్రి అధికారులకు స్పష్టంగా చెప్పారు. కనీసం మూడు నెలలకు సరిపడా మందులు సెంట్రల్ మెడిసినల్ స్టోర్లలో నిల్వ ఉండేలా చూడాలని టీ-జీఎంఎస్ఐడీసీ అధికారులకు సూచించారు.ప్రతి పీహెచ్‌సీలో పేషెంట్ల నుంచి శాంపిల్స్ సేకరించి, 24 గంటల్లోగా రిపోర్టులు అందించే విధంగా -టె-స్టింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని మంత్రి ఆదేశించారు. ఒక్కో పరీక్ష కోసం పేషెంట్లు- బయటికి వెళ్లాల్సిన పరిస్థితి ఉండకూడదన్నారు. డయాగ్నస్టిక్స్ హబ్‌లలో అన్నిరకాల -టె-స్టులు, స్కాన్ల సౌకర్యం అందుబాటులో ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి మెడికల్ కాలేజీలో సీటీ- స్కాన్ యంత్రాలు ఇప్పటికే అందుబాటు-లోకి తీసుకురాగలిగామని, ఇప్పుడు ఎంఆర్ఐ యంత్రాల ఏర్పాటు- కోసం ప్రభుత్వం నిధులు కేటాయించిందని మంత్రి గుర్తు చేశారు. వీటి కొనుగోలు, ఇన్‌స్టాలేషన్ పక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రతి జిల్లాలో మెడిసినల్ స్టోర్లను ఏర్పాటు- చేశామని, వాటికి శాశ్వత భవనాల నిర్మాణం కోసం నిధులు కేటాయించామని మంత్రి వెల్లడించారు. నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ 31ఆవిర్భావ దినోత్సవం

● మండల కేంద్రంలో బైక్ ర్యాలీ





**తొలి అక్షరం/నరసింహుల పేట జూలై 7:** మండల కేంద్రంలో సోమవారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనం గా నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో మెయిన్ చౌరస్తా నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ఎంఆర్ఎఫ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు అనంతరం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యంఎమ్మార్పీఎస్ నేతలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా సెక్రెటరీ ఉపేందర్. మండల అధ్యక్షులు దూరు శ్రీపాల్. మీడియాతో మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకుని ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ఆద్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. మందకృష్ణమాదిగ ఆలుపెరుగని పోరాట యోధుడని, బహుజన నాయకుడిగా అనేక ఉద్యమాలు చేసి పేదల పక్షాన నిలిచాడన్నారు. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దండోరా జెండాను ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దూరు శ్రీ పాల్ ఆవిష్కరించారు.కేక్ కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ జిల్లా సెక్రెటరీ కొమిరె ఉపేందర్ మాదిగ ఎం ఆర్ పి ఎస్.మండల అధ్యక్షులు మందుల పరిశురాములు మాదిగMSP మండల అధ్యక్షులు దూరు శ్రీపాల్ మాదిగMSP మండల అధ్యక్షులు దూరు పరిశురాములు మాదిగ గ్రామ అధ్యక్షులు దూరు గిరి మాదిగమరియు గోపాల్‌షాడో, శివకృష్ణ, దూరు రవి.. మాదిగ పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆశయాలను సాధిస్తాం

● నోముల చిరంజీవి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రామన్నపేట



**తొలి అక్షరం/రామన్నపేట జూలై 7:**ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ వేడుకలను రామన్నపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు నోముల చిరంజీవి అధ్యక్షతన ఘనంగా జరిగినవి ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ అంటే ఒక ప్రజా ఉద్యమం అని నాడు రాజశేఖర్ రెడ్డి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పోరాటాలను చూసి ఆరోగ్యశ్రీ కార్యక్రమనికి ఉత్తర్వులు జారీ చేసినారు నేడు లక్షల మందికి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం అందుతున్నది. వికలాంగులకు పెన్షన్ కార్యక్రమం గానీ విద్య వైద్యంలో కానీ సామాజిక ఉద్యమాల్లో కానీ ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కానీ ఎమ్మార్పీఎస్ ది కీలకపాత్ర అని తెలిపినారు ఎమ్మార్పీఎస్ ఆశయాల కోసం పనిచేస్తామని తెలిపినారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నోముల చిరంజీవి సీనియర్ నాయకులు వీర్లపల్లి మల్లయ్య గాదే ఐలయ్య మేడి శంకరయ్య గట్టు యాదయ్య రవి లింగయ్య మేడి స్వామి బొడ్డు శంకరయ్య బొడ్డు సైదులు బిక్షం గాద సైదులు గురుకు సైదులు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల స్కీంలో కాంగ్రెస్ నాయకుల స్కాంలు

● చిరుమర్తి లింగయ్య, మాజీ ఎమ్మెల్యే నకిరేకల్

**తొలి అక్షరం/రామన్నపేట జూలై 7:** ఇందిరమ్మ ఇండ్ల పేరిట కాంగ్రెస్ నాయకులు స్కాంలకు తెరలేపారని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆరోపించారు, సోమవారం నాడు రామన్నపేట మండలంలోని మునిపంపుల గ్రామంలో పార్టీ కార్యకర్త పరామర్శ అనంతరం పల్లివాడ గ్రామంలో ఆయన మాట్లాడారు, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఒక్క పథకం అమలు చేసింది లేదు, ఒక్క ప్రాజెక్టు కట్టింది లేదు కానీ నెలకు ఏకంగా 10 వేల కోట్లు అప్పులు చేస్తూ రేవంత్ రెడ్డి ఢిల్లీకి మూటలు మోస్తున్నడని ఫైర్ అయ్యారు, పథకాల పేరిట కాంగ్రెస్ నాయకులు చేతివాటం చూపిస్తున్నారని ఆరోపించారు, గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని, లబ్ధిదారుల్లో అర్హులు కాకుండా కాంగ్రెస్ నాయకులే ఉన్నారని ఆరోపించారు, రైతులకు రైతు బందు, రైతు భీమా ఆపేశారని చివరకు ఎరువులు కూడా లేకుండా చేసి రైతుల ఉసురు పోసుకుంటున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో రామన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు పోషబోయిన మల్లేష్, నార్కట్ పల్లి మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, చిట్యాల మార్కెట్ కమిటీ మాజీ వైస్ కొండూరు శంకర్, వలిగొండ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, షాపల్లి మాజీ సర్పంచ్ కర్నాటి ఉపేందర్, మునిపంపుల మాజీ ఎంపిటిసి గాదె పారిజాత, జనంపల్లి మాజీ ఎంపిటిసి వేమవరం సుధీర్ బాబు, సూరారం మాజీ ఎంపిటిసి దోమల సతీష్, మునిపంపుల గ్రామశాఖ అధ్యక్షులు మామిళ్ల అశోక్, నాయకులు ఉడతల శ్రీనివాస్, దోగిపర్తి జానకిరాములు, మామిడి పాండురెడ్డి, ఎడవెల్లి భిక్షం, ఎండి అమేర్, జాడ సంతోష్, ఆవుల శ్రీధర్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు...



# జూలై 9 సార్వత్రిక సమ్మె కార్పొరేట్ శక్తులకు మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకం

● వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య



**తొలి అక్షరం/ మిర్యాలగూడ, జులై 7:** "జూలై 9 సమ్మె, మోడీ కార్పొరేట్ దోపిడీ, ధనిక వర్గాలకు వ్యతిరేకంగా , జరుగుతుందనిపోరాటల ద్వారా కార్మికులు సాధించుకున్న హక్కులను హరించే కేంద్ర ప్రభుత్వం పై శ్రామిక వర్గాల ప్రజా పోరాటమని, ముఖ్యంగాహిందుత్వ శక్తుల విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాటం అంటూ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య తెలియజేశారు. సోమవారం రోజున వ్యవసాయ కార్మిక సంఘం మిర్యాలగూడ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం సిపిఎం కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పిల్లుట్ల సైదులు అధ్యక్షతన జరిగింది.సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ మోడీ, విధానాలకు వ్యతిరేకంగా , పోరాడే సంఘాలకు మా మద్దతు అని చెప్పిన రేవంత్ రెడ్డి 8 గంటల పని దినాన్ని 10 గంటలుగా మారుస్తామని ప్రకటించడం విడ్డూరంగా ఉందని వెంటనే ఆ విధానాన్ని మార్చుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టరక్షణకు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాల రక్షణ కోసం రైతులకు కనీస మద్దతు ధర (MSP)పై మోదీ

# నవోదయ విద్యాలయాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

● జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్..



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూలై.07:** నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతిలో ప్రవేశాలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అద్వైత కుమార్ సింగ్ తెలిపారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలో అడ్మిషన్ల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2026-27 విద్యా సంవత్సరానికి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. చివరి తేది జూలై 29, 2025 వరకు ఉన్నట్లు పేర్కొన్నారు.జవహర్ నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతిలో ప్రవేశం కోసం 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆన్‌లైన్ దరఖాస్తుల్ని ఆహ్వానిస్తున్నారని, ఈ నోటిఫికేషన్‌ను నవోదయ విద్యాలయ సమితి విడుదల చేసినట్లు తెలిపారు. దరఖాస్తు చేయు విద్యార్థులు https://navodaya.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని ఆయన సూచించారు.అర్హతలు విద్యార్థులు ఉమ్మడి వరంగల్ జిల్లా స్థానిక నివాసితులై ఉండాలి. 2025-26 విద్యా సంవత్సరంలో 5వ తరగతి ఉమ్మడి వరంగల్ జిల్లాలో చదువుతూ ఉండాలి. 2014 మే 1 నుండి 2016 జూలై 31 మధ్య జన్మించినవారు మాత్రమే అర్హులు.ప్రభుత్వ / ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 3వ మరియు 4వ తరగతులు పూర్తిచేసి ఉండాలి. అన్ని పాఠశాలలకు సమాచారం అందించి విద్యార్థులు దరఖాస్తు చేయు విధముగా అవగాహన కల్పించాలని డీఈఓ కు సూచించారు.పరీక్షా నిర్వహణ తేదీ: డిసెంబర్ 13, 2025.విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఉత్తమ విద్యా బోధన కలిగిన నవోదయ విద్యాలయాల్లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. సమాచారం కొరకు 9110782213, 7993263431.హెల్ప్ లైన్ నంబర్ల కు కాల్ చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జవహర్ నవోదయ కళాశాల ప్రిన్సిపాల్ బి.పూర్ణిమ, నవోదయ కళాశాల మాథ్స్ ఉపాధ్యాయులు సురేష్ కుమార్, లైబ్రేరియన్ లక్ష్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు జాతీయ మానవ హక్కుల సంస్థ చేయూత





**తొలి అక్షరం/రంగారెడ్డి జిల్లా, జూలై 7:** జాతీయ మానవ హక్కుల మరియు నేర నియంత్రణ సంస్థ (NHRCCB) రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లక్కాకుల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా, జిల్లెడ్ చౌదరిగూడెం మండలం వీరన్నపేట గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సోమవారం స్కూల్ బ్యాగులు, స్లేట్లు, వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో (NHRCCB) జిల్లా అధ్యక్షుడు లక్కాకుల అనిల్ కుమార్ మాట్లాడుతూ... విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. చదువుకునే పిల్లలకు తమ వంతు సహాయం చేయడం తమకు ఆనందంగా ఉందని తెలిపారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు దాత చేయూతకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో (NHRCCB) జనరల్ సెక్రటరీ గడ్డమీది శ్రీహరి, పాఠశాల హెడ్ మాస్టర్ వీరేష్, లీగల్ అడ్వైజర్ ఏ. నర్సింగ్, ప్రోగ్రాం ఆర్గనైజర్ చిత్ర సందీప్, పాఠశాల చైర్మన్ సంతోష, మాజీ సర్పంచ్ సలీం, లక్కాకుల బద్రయ్య, లక్కాకుల ప్రవీణ్, పాఠశాల సిబ్బందితో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పాఠశాలకు స్మార్ట్ టీవీ, సౌండ్ సిస్టం బహుకరణ



**తొలి అక్షరం/నరసింహుల పేట జులై 7:** మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల బోడ్కాతండ పూర్వ విద్యార్థులు బానోతు చంద్రశేఖర్ పాఠశాలకు స్మార్ట్ టీవీ ని బహుకరించారు. అలాగే బాదావత్ బాలాజీ పాఠశాలకు సౌండ్ సిస్టం ను బహూకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి బి రామ్మోహన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరుతూ బోడ్కాతండ పాఠశాలకు స్మార్ట్ టీవీ ని, సౌండ్ సిస్టం ను బహుకరించిన చంద్రశేఖర్ మరియు బాలాజీ లను అభినందించారు. ఈ కార్యక్రమానికి హాజరైనటువంటి పి ఆర్ టి యు టీఎస్ నరసింహులపేట మండల శాఖ అధ్యక్షులు ఎర్ర పూర్ణచందర్ .ప్రధాన కార్యదర్శి శ్రీ కొండా సంజీవ దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి మహిపాల్ రెడ్డి ఉపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి , వినోద్ కుమార్, అంగన్వాడీ టీచర్ సునిత, తండా పెద్దలు భూక్య భద్రు ,వీరు నాయక్, రాందాస్, సురేష్, బాలు, తిజోరి, కమిలి,సంత్రి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూలై 7:**మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ కాలికి శాస్త్ర చికిత్స చేయించుకొని విశ్రాంతి తీసుకున్నారు. హైదరాబాదు నుండి మహబూబాబాద్ కి వచ్చిన సందర్భంగా కురవి మండల కేంద్రంలోని భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి,మాజీ ఎంపిపి పద్మ రవినాయక్,కురవి దేవాలయ మాజీ చైర్మన్ రాజు నాయక్,బొడ శ్రీను నాయక్,బండ బిక్షం రెడ్డి,అల్లూరి కిషోర్ వర్మ,బాదే నాగయ్య,అర్జున్ చౌహన్,భద్రు,సూరయ్య,గంగాధర్ రెడ్డి,బోజు నాయక్ ,బొమ్మకంటి వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయుల కుటుంబాలకు మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్ పరామర్శ



**తొలి అక్షరం/కేశంపేట, జులై 07:** రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం అల్వాల గ్రామంలో మద్దూరి హంసమ్మ దశదిన కర్మలో పాల్గొని నివాళులు అర్పించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్ గారు. అనంతరం ఇటీవల మరణించిన ఆలూరి యాదమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకులు తిర్మల్ రెడ్డి శ్రీనివాస్, సుధాకర్, రాజు తదితరులు ఉన్నారు.

# హత్యా యత్నం కేసులో ముగ్గురు రిమాండ్: ఎస్సై సురేష్

**తొలి అక్షరం/నర్సింహుల పేట జులై 7:** మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం బక్క చంద్రు తండా లో ఈ ఉదయం భార్య,భర్తల పై భూ వివాదం నేపద్యంలో గొడ్డలి,కర్రలతో విచక్షణ రహితంగా దాడి చేసిన ఘటనలో ముగ్గురు వ్యక్తులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించినట్లు స్థానిక ఎస్సై సురేష్ సోమవారం తెలిపారు

# పీజీ విద్యార్థికి గోల్డ్ మెడల్









**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జులై 7:** కాకతీయ యూనివర్సిటీలో జరిగినటువంటి 23 వ స్నాతకోత్సవంలో మహబూబాబాద్ ప్రభుత్వ పీజీ కళాశాలకు చెందిన ఎం కామ్ 2016-2018 బ్యాచ్ విద్యార్థి సిరికొండ మానస కు గవర్నర్, వైస్ ఛాన్సలర్, రిజిస్టర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకోవడం జరిగింది. మహబూబాబాద్ ప్రభుత్వ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. మమతా అభినందించారు. అధ్యాప కులు గుదే వీరన్న, కమలాకర్, విజేందర్‌లు పాల్గొన్నారు.

# దేవరుప్పుల ఏపీఓ శ్రీనివాస్ అకాల మృతి

**- నివాళులర్పించిన ఆత్మకూరు(ఎం)మండల ఉపాధి హామీ సిబ్బంది**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 07:** యాదాద్రి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోని ఉపాధి హామీ సిబ్బంది సోమవారం రోజున దేవరుప్పుల మండలం ఉపాధి హామీ ఏపీఓ శ్రీనివాస్ అకాల మృతికి వారి చిత్ర పటానికి ఘనంగా నివాళిలు అర్పించడం జరిగింది.ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్న సిబ్బందికి నెలనెలా జీతాలు రాకపోవడంతో కుటుంబం గడవడం కోసం అప్పులు చేసి, వాటిని తీర్చటానికీ మానసికంగా కృంగిపోవడంవలన సిబ్బంది పరిస్థితులను తట్టుకోలేక అకాల మృత్యువాత పడుతున్నారు. ప్రభుత్వం మానవత్వంతో అలోచించి ఉపాధి హామీ సిబ్బంది ఆగిపోయిన నాలుగు నెలల జీతాలు విడుదల చేయాలని కోరారు.

# నోట్ బుక్స్ పెన్నులు, పెన్సిల్ పంపిణీ

**- పుట్టినరోజు, పెండ్లి రోజులు నిరుపేదల మధ్యలో జరుపుకోవాలి: బనిశెట్టి విజయ వెంకటేష్**

**తొలి అక్షరం/కేసముద్రం జులై 7:** మహబూబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ఫ్లైఓవర్ పక్కన గల ప్రభుత్వ పాఠశాలలో నీ విద్యార్థిని విద్యార్థులకు బనిశెట్టి లోకేష్ అక్షరాల కుమార్తె ప్రతిష్టిత జన్మదిన సందర్భంగా నోట్ బుక్స్ పెన్నులు పెన్సిల్ స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది,ఈ కార్య క్రమం పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్ష కార్యదర్శులు బనిశెట్టి వెంకటేష్ విజయల ఆధ్వర్యంలో జరగగా, వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు జన్మదిన పెళ్లి రోజులు నిరుపేదల మధ్య ప్రభుత్వ పాఠశాలలో జరుపుకొని నిరుపేదలకు సహాయ సహకారాలు అందించాలని మనకు తోచినంతలో ఇతరులకు సహాయం అందించాలని వారు తెలుపుతూ, ఆ దేవుని దయ ప్రజల దీవెనలు మాపై ఉండాలని రానున్న రోజులలో దేశవ్యాప్తంగా పేద ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, రుచిత రెడ్డి గుంటి రామచందర్ లు పాల్గొన్నారు



# బాల వికాస వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన నర్సంపేట శాసనసభ్యులు



**తొలి అక్షరం/నెక్కొండ జూలై 7:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం వెంకటాపురం గ్రామంలో బాల వికాస వారి సహకారంతో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన, నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నర్సంపేట కోర్ట్ ఏజీపి అడ్వకేట్ బండి శివకుమార్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు,చల్ల శ్రీపాల్ రెడ్డి, కెవి సుబ్బారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను, ఆవుల శ్రీనివాస్, పార్టీ నాయకులు వంగాల బాబు రెడ్లవాడ సొసైటీ వైస్ చైర్మన్ రోజనాల సంపత్,అనిల్ సత్యం సుంకరి వాసు,హట్య సురేష్ కొండపల్లి వెంకన్న మల్లం భాస్కర్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపురం గ్రామ కాంగ్రెస్ నాయకుడి తండ్రిని పరామర్శించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ జూలై 7:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బండారి అనిల్,నాన్న అస్వస్థత కి గురవడంతో ఇంటికెళ్లి పరామర్శించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,నర్సంపేట కోర్ట్ ఏజీపి అడ్వకేట్ బండి శివకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, చల్ల శ్రీపాల్ రెడ్డి, కెవి సుబ్బారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను ఆవుల శ్రీనివాస్, పార్టీ నాయకులు వంగాల బాబు రెడ్లవాడ సొసైటీ వైస్ చైర్మన్ రోజనాల సంపత్ అనిల్ సత్యం సుంకరి వాసు హట్య సురేష్ కొండపల్లి వెంకన్న మల్లం భాస్కర్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని తహసీల్దార్‌కి వినతిపత్రం ఇచ్చిన బిజెపి నాయకులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 07:** భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో తాసిల్దార్ గారికి మెమొరండం ఇవ్వడం జరిగింది. రైతు భరోసా రైతులందరికీ అందే విధంగా చూడాలని ప్రతి రైతుకు రైతు బీమా ఉండాలని భూమి లేని రైతులకు 12 వేల రూపాయలు వెంటనే ఇవ్వాలని రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కిసాన్ మోర్చా మండల పార్టీ అధ్యక్షులు అంబోజు అంజయ్య మండపేట అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు బొట్టు అబ్బయ్య జిల్లా కిషన్ మోర్చా కార్యదర్శి బండా సత్యనారాయణ బీజేవైఎం మండల అధ్యక్షులు పైల ప్రశాంత్ మండల ఉపాధ్యక్షులు బూడిద నరసింహ ఎస్సీ మోర్చా అధ్యక్ష కార్యదర్శిలు మేడి సాగర్ గజ్జెల్లి మధు భూత అధ్యక్షులు లోడి వెంకటయ్య బీజేవైఎం నాయకులు మజ్జిగ నరేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ భూమిలో ఇంటి నిర్మాణం చేస్తున్నారని తహశీల్దార్, ఎంపిడిఓలకి వినతి పత్రం ఇచ్చిన బిజెపి నాయకులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 07:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోనీ వీర్ల చెరువు ముందు భాగంలో ప్రభుత్వం భూమిలో ఇంటి నిర్మాణం చేస్తూ కబ్జా గురి అవుతుందని గతంలో భారతీయ జనతా పార్టీ తరపున కలెక్టర్ కి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఆయిన కబ్జాదారులు ప్రభుత్వ అధికారుల మాట వినకుండా సెలవు దినాలలో ఇంటి నిర్మాణం చేస్తున్నారు. వీరిపై చట్టరీత్య చర్య తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ మండల శాఖ తరపున ఎమ్మార్వోకి, ఎంపీడీవోలకి మెమోరం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు బొట్టు అబ్బయ్య, జిల్లా కిషన్ మోర్చా కార్యదర్శి బండా సత్యనారాయణ, బీజేవైఎం మండల అధ్యక్షులు పైల ప్రశాంత్, మండల ఉపాధ్యక్షులు బూడిద నరసింహ, ఎస్సీ మోర్చా అధ్యక్ష కార్యదర్శులు మేడి సాగర్, గజ్జెల్లి మధు, భూత్ అధ్యక్షులు లోడి వెంకటయ్య, బీజేవైఎం నాయకులు మజ్జిగ నరేష్, కిసాన్ మోర్చా మండల పార్టీ అధ్యక్షులు ఆంబోతు అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బీర్ల ఐలయ్య చిత్ర పటానికి పాలాభిషేకం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 07:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని గత కొంతకాలంగా బహదూర్ పేట నుండి చిన్న కందుకూరుకు వెళ్లే మార్గాన్ని ఇద్దరు రైతులు అక్రమంగా కబ్జా చేసి గ్రామ ప్రజలను ఇబ్బంది పెట్టడం జరిగింది. ఇట్టి విషయాన్ని ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకెళ్లగానే తానే స్వయంగా వచ్చి ఇట్టి సమస్యపై ఇరువురు రైతులతో చర్చించి ఇట్టి బాటను క్లియర్ చేయడం జరిగింది. ఆ ఇద్దరు రైతులకు ఒకవేళ నష్టం జరిగితే అట్టి నష్టపరిహారాన్ని తానే స్వయంగా ఇస్తానని ఒప్పుకోవడం జరిగింది. ఈ విషయంపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం రోజున బీర్ల ఐలయ్య చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు మరియు అఖిలపక్ష నాయకులు పాల్గొనడం జరిగింది.

# మృతురాలి కుటుంబానికి తాజా మాజీ సర్పంచ్ నగేష్ ఆర్థిక చేయూత



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 07:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టు జ్ఞానేశ్వర్ తల్లి నర్సమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి పార్థివ దేహంపై పూలమలాలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్నీ పరామర్శించడం జరిగింది. అనంతరం ప్రభుత్వ విప్, శాసన సభ్యులు బీర్ల ఐలయ్య స్ఫూర్తితో వారి కుటుంబానికి తాజామాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ 5,000 రూపాయలు ఆర్థిక సహాయంగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, పిఎసిఎస్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి నాయకులు నాగం లక్ష్మారెడి, రంగ స్వామి,దొంతరబోయిన భాస్కర్,వేముల నర్సింగరావు, ఎలగందుల మహేష్,బద్దుల వెంకన్న, తవిటి రాజు,గట్టు శేఖర్,కొంగరి విద్యాసాగర్,తొండల అనిల్ ,అజయ్,అర్జున్,సాయి తగితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**• రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ రచ్చ శ్రీనివాస్**




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 07:** గ్రామస్థాయి నుండి గడపగడపకు బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని రానున్న ఎన్నికల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల మెజార్టీ స్థానాలు గెలిపించుకోవాలని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సోమవారం యాదగిరి గుట్ట మండల రైతు సమస్యలు స్థానిక ఎన్నికల విషయంపై కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షురాలు గుంటిపల్లి మహేశ్వరి సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామ పంచాయితీ మన పార్టీ నుండి పోటీ చేసేలా చూడాలి అని కేంద్ర ప్రభుత్వం నుండి ప్రతి గ్రామ పంచాయితీకి ఎన్ని కోట్ల నిధులు వచ్చినవి మోడీ సంక్షేమ పథకాలు అన్ని ప్రజలోకి తీసుకెళ్లాలని మండల కమిటీకి దిశ నిర్దేశం చేశారు. రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో బిజెపి పార్టీ కార్యకర్తలకు దశా దిశా నిర్దేశించారు. ప్రజా సమస్యలపై నిరంతరం కార్యకర్తలు నాయకులు ప్రజల మధ్యలో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్టి మోర్చ జిల్లా అధ్యక్షుడు అజ్మీర్ కిషన్ నాయక్, జిల్లా కార్యదర్శి కాదురి అచ్చయ్య, మాజీ మండల అధ్యక్షుడు గుంటిపల్లి సత్యనారాయణ, జిల్లా కౌన్సిల్ మెంబర్ గందమల్ల మహేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి దేవరకొండ నారాయణ, గోపగాని ప్రసాద్, ఉపాధ్యక్షుడు ఏలూరి సత్యనారాయణ, కొత్తపల్లి రమేష్, కార్యదర్శి సుంచు, శ్రవణ్, పసుల మహేష్, శ్యామ్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 07:** ఎమ్మార్పీఎస్ 31వ, ఆవిర్భావ వేడుకలను సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూర్ (యం) మండలం మండల కేంద్రం, మొరిపిరాల, కూరెళ్ల, పల్లెర్ల, పల్లెపహాడ్, సింగారం తదితర గ్రామాల్లో ఎమ్మార్పియస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడులకను, ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మలను ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 60వ జన్మదినాన్ని కేకు కట్ చేసి ఘనంగా జరుపుకోవడం జరిగింది. మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది. జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,మండల నాయకులు మందుల లింగ స్వామి మాదిగ,ముప్పిడి స్వామి మాదిగ,గట్టు రాజు మాదిగ, కొంగరి విద్యాసాగర్ మాదిగ, కూరెళ్ల యాదయ్య మాదిగ, కూరెళ్ల రవి మాదిగ, వేముల అర్జున్ మాదిగ, ఇంద్రపల్లి సాయి బైండ్ల, ముప్పిడి రవి మాదిగ, ముప్పిడి స్వామి మాదిగ, ముప్పిడి శంకర్ మాదిగ, ముప్పిడి మహేష్ మాదిగ, గట్టు శ్రీరాములు మాదిగ, మామిడి అనిల్ మాదిగ, ముప్పిడి ప్రవీన్ మాదిగ,ముప్పిడి సాయి మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కష్టాలు - అప్పు చేసి పిల్లల కడుపు నింపుతున్న మధ్యాహ్నం భోజనం

- మూడు నెలల నుండి బిల్లులు రావడం లేదు
- ప్రభుత్వం స్పందించి బిల్లులు మంజూరు చేయాలి

**తొలి అక్షరం/నరసింహుల పేట జూలై 7:** పెంపునకు, పోషకాహారలోపం నివారించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రభుత్వ బడుల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వహిస్తున్నాయి. ఈ పథకం విద్యార్థులకు వరమైనప్పటికీ నిర్వాహకులకు మాత్రం భారమవుతోంది. సరైన సమయానికి బిల్లులు రాకపోయినా, పిల్లల ఆకలి తీర్చడానికి మధ్యాహ్న భోజన నిర్వాహకులు అప్పులు చేస్తున్నారు. ఇడ్లీ కూడా దొరకని ధరకు :ఈ రోజుల్లోనూ ఒక్కో విద్యార్థికి రూ. 5కే భోజనం వండుతున్నారంటే అది మధ్యాహ్న భోజన నిర్వాహకుల ఘనత. భోజనం తయారీకి ప్రాథమిక పాఠశాలల్లో రూ. 5 (గుడ్డుతో కాకుండా). ఉన్నత పాఠశాలల్లో అయితే 6,7,8 తరగతి చదివే ఒక్కో విద్యార్థికి రూ. 7. 17 గుడ్డుతో కలుపుకుంటే రూ. 10. 10. ఇదే మాదిరి 9,10 తరగతి విద్యార్థులకు రూ. 8. 17 గుడ్డుతో కలిపి రూ. 10. 10 చొప్పున ప్రభుత్వం చెల్లిస్తోంది. పది రూపాయలకు ఇడ్లీకూడా రాని



ఈ రోజుల్లో అదే ధరకు విద్యార్థులకు కడుపు నిండా భోజనం పెడుతున్నా తమ కష్టానికి తగిన ఆదాయం లేదని నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యవసర వస్తువులు ధరలు పెరగడంతో మధ్యాహ్నం భోజనం నిర్వాహకులకు కనీసం కూలి కూడా పెట్టడం లేదని మండలంలో ఉన్న మహిళలు ఆవేదన వ్యక్తం చెందుతున్నారు అనంతరం ఒక కిలో చింతపండు 160 రూపాయలు పప్పులు 120 నుండి 160 రూపాయల వరకు పప్పులు రేట్లు ఉన్నాయి ఇక కోడిగుడ్ల ధరలు ఏడు రూపాయలకు ఉన్నాయి ఎలా మేము బడి పిల్లలకు పెట్టుకుంటా పోతున్నాము కానీ మాకు ఏ మాత్రం గిట్టుబాటు లేదు అని మధ్యాహ్న భోజనం నిరవకులు ఆవేదన చెందుతున్నారు ప్రభుత్వం స్పందించి పెండింగ్ ఉన్న బిల్లులు మూడు నెలలు తక్షణమే చెల్లించాలని మధ్యాహ్నం భోజనం నిర్వాహకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు నష్టపోతున్న నిర్వాహకులు : మండల కేంద్రంలోని మోడల్ హై స్కూల్ఉన్నత పాఠశాలలో వంటవారు 300 మంది విద్యార్థులకు వంట చేసున్నారు. వీరికి వంట ఖర్చు రూ. 50 వేలుకు పైనే అవుతుంది. అయితే ప్రభుత్వం నుంచి నెలకు రూ. 40 నుంచి రూ. 45 వేలు మాత్రమే బిల్లు రూపంలో అందుతోంది. దీంతో నిర్వాహకులు నష్టపోతున్నారు. మండలంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వండి పెడుతున్న నిర్వాహకురాలికి రోజుకు 300 కూలి పడటం లేదు మోడల్ స్కూల్లో హైస్కూల్లో సుమారు 200 నుండి 300 మందికి వంట వండితే కూలి కూడా పెట్టడం లేదని మధ్యాహ్నం భోజన నిర్వహించారు ఆరోపిస్తున్నారు ప్రభుత్వం సంబంధించి పెరిగిన నిత్యవసర వస్తువులను బట్టి మధ్యాహ్నం భోజన నిర్వాహకులకు రేట్లు పెంచి ఆదుకోవాలని కోరారు

## మృతుల పార్థివదేహాలకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 07:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కామునిగుడెం నివాసి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ అన్న బీసు శంకర్ గౌడ్ మరియు ఆత్మకూరు గట్టు నర్సమ్మ మరణించడంతో వారి పార్థివ దేహానికి నివాళు లర్పించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్ష మయ్య గౌడ్ .వీరి వెంటా మాజీ ఎంపిటిసి యాస కవిత ఇంద్రారెడ్డి, కోరే బిక్షపతి, పంజాల వెంకటేష్, రమేష్ , ఎల్. రమేష్ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 07:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు( ఎం) మండలం బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ సోదరుడు బీసు శంకరయ్య మృతి చెందాడు. ఆత్మకూ రు (ఎం) గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకు లు గట్టు జ్ఞానేశ్వర్ మాతృమూర్తి గట్టు నరసమ్మ మృతి చెందగ, ఈ విషయం తెలుసుకున్న మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సోమవారం మృతుల కుటుం బాలను పరామర్శించి, నివాళులర్పించి సంతాపాన్ని తెలిపారు. వారి వెంట నాయకులు యాస ఇంద్రారెడ్డి, కోరే బిక్షపతి,మాజీ ఎంపిటిసి యాస కవిత, కోరే వెంకన్న, గడ్డం దశరథ గౌడ్, నాతి రాజు, ఎండి హైమద్, సత్తయ్య, తదితరులు ఉన్నారు.

# టిపిటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కార్యక్రమం

- కామన్ స్కూల్ విధానాన్ని అమలుపరచాలి
- ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి
- జిల్లా ప్రధాన కార్యదర్శి పి. విష్ణువర్ధన్ రెడ్డి

**తొలి అక్షరం/దంతాలపల్లి జులై 07:** తెలంగాణ ప్రోగ్రేషన్ టీచర్స్ ఫెడరేషన్ ( టిపిటిఎఫ్)ఆధ్వర్యంలో సోమవారం రోజు దంతాలపల్లి మండలంలోని ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దంతాలపల్లి మండలంలోని అన్ని పాఠశాలలో ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, ఉపాధ్యాయుల సమస్యలను సేకరిస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింతల విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం కులానికో గురుకులం పెట్టి సమాజంలో విద్యార్థుల మధ్య కులాల అంతరాన్ని పెంచింది ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే ప్రస్తుత ప్రభుత్వం కూడా గత ప్రభుత్వ విధానాలనే అవలంబిస్తూ"కొత్త సీసాలో పాత సారాయి" అన్న చందంగా నియోజకవర్గానికి రెండు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేస్తామని ఈ మధ్యనే ముఖ్యమంత్రి జరిపిన విద్య సమీక్షలో చెప్పారని, ఇంటిగ్రేటెడ్ స్కూల్ అని పేరు మాత్రమే మార్చి అందులో కులాలవారీగా విద్యార్థులను విభజించి బోధన



కొనసాగించాలని భావిస్తున్నదని, అలాకాకుండా ఒకే తరగతిలో అన్ని సామాజిక వర్గాల విద్యార్థులకు బోధించే కామన్ స్కూల్ విధానం కావాలని టి పి టి ఎఫ్ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింతల విష్ణువర్ధన్ రెడ్డి కోరారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ దంతాలపల్లి మండల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఉన్నత , ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి తాలూరి రవీందర్, మాట్లాడుతూ"కాంగ్రెస్ పార్టీ ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన అన్ని రకాల సమస్యలను పరిష్కరిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిందని అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా ఇంతవరకు పి ఆర్ సి ప్రకటించకపోవడం



విచారకరమన్నారు పి ఆర్ సి గడువు ముగిసి 1 జూలై 2025 నాటికి రెండు సంవత్సరాలు అయినదనీ,తక్షణమే పి ఆర్ సి కమిటీ నుండి నివేదిక తెప్పించుకొని 51% ఫిట్మెంట్ ప్రకటించాలని అన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా మండల ప్రధాన కార్యదర్శి చింతల సురేష్, మాట్లాడుతూ అన్ని రకాల పెండింగ్ బిల్లులు, మెడికల్ బిల్లులు చెల్లించడానికి ప్రతినెలా 700 కోట్లు విడుదల చేస్తామని చెప్పిన ప్రజా ప్రభుత్వం ఇప్పటికి 180 కోట్లు మాత్రమే విడుదల చేసి ఇచ్చిన మాట తప్పినదనీ, తక్షణమే మిగతా 520 కోట్లు విడుదల చేసి అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని"డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టి పి టి ఎఫ్ మండల నాయకులు టి సురేంద్ర గుప్తా, బొబ్బిలి వెంకన్న, రుద్రమరాజు, కే ఆంజనేయులు, మాదాసు రాములు, డి రవీంద్ర చారి, కే రామ్మూర్తి, ఏ మోహన్ పాల్గొన్నారు.

# చుక్క రమేష్ ది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే...



- అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు...- మా నాయకులను కార్యకర్తలను ముందస్తుగా అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాం..- ఇది ప్రజాస్వామ్యమా. లేక పోలీస్ రాజ్యాంగమా..- బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం దగ్గర శాంతియుత ప్రజా నిరసన... - రాష్ట్రంలో ఇందిర ఎమర్జెన్సీ... ములుగులో సీతక్క ఎమర్జెన్సీ...- ములుగు జిల్లాల్లో ప్రజాస్వామ్యం జాడే లేదు - కాంగ్రెస్ నాయకుల వేధింపులకు ఇప్పటికే ముగ్గురు బలి.- కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన చేస్తే అరెస్టులు చేయడం దురదృష్టకరం... - సిటీ పోలీస్ యాక్ట్ ప్రతిపక్షానికేనా... కాంగ్రెస్ నాయకులు ర్యాలీ తీసి బానసంచా కాలుస్తే యాక్టు వర్తించదా...

**తొలి అక్షరం/ములుగు 07:** చుక్క రమేష్ ది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే అని ములుగు నియోజకవర్గ ఇంచార్జి నాగజ్యోతి గారు ఆరోపించారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద ప్రజా నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి గారు మాట్లాడుతూ ములుగు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అనాలోచిత నిర్ణయాల వల్ల ముగ్గురు బలిదానం కావడం జరిగిందని దాంతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇసుక దందాలు అవినీతి అక్రమాలు చేస్తున్నారని ప్రశ్నించిన వారిపై కేసులు నమోదు చేస్తున్నారని మండిపడ్డారు , అదేవిధంగా తాడ్వాయి మండలంలోని ఆంధ్రజ్యోతి రిపోర్టర్ అనర్హులకు ఇండ్లు ఇచ్చారని వార్త రాసిన జర్నలిస్టుపై భౌతిక దాడి చేయడం జరిగింది అన్నారు, ప్రశ్నించిన యువకుల మీద కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, సోషల్ మీడియా వారియర్స్ మీద వేదింపులకు గురి చేస్తున్నారని, ఆమె తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటికే 70 పైగా కేసులు కాంగ్రెస్



నాయకులు చేపించారని ఆమె ఆరోపించారు, ఎటునాగారం మండలంలోని రోయ్యూరు గ్రామంలో గిరిజనులపై ఫారెస్ట్ అధికారులు మరియు పోలీసులు దాడులు చేసి వారి గుడిసెలను దగ్ధం చేయడం వంటివి జిల్లాలలో జరుగుతున్నాయని ఆమె అన్నారు, అసలు ములుగు జిల్లాలలో ప్రజాస్వామ్యం బతికే ఉందా లేదా తెలియడం లేదని అన్నారు, అదేవిధంగా చనిపోయిన చుక్క రమేష్ కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు పక్క ఇల్లు మరియు 25 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు విషయంలో అవకతవకలు జరిగాయని ప్రశ్నించిన యువకుడు చుక్క రమేష్ ను కాంగ్రెస్ నాయకులు బెదిరింపులకు గురిచేసి తప్పుడు కేసులు నమోదు చేస్తామని ఇబ్బంది చేసినందుకుగాను ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఆయన ఆరోపించాడు. మనస్థాపంతో చనిపోతున్నా అని సూసైడ్ నోట్ రాసి మరి ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరమని అన్నారు. కొందరి కాంగ్రెస్ నాయకుల పేర్లు రాసి చనిపోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు, అదేవిధంగా ములుగు జిల్లాలలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అవినీతి అక్రమాల పెరిగిపోయాయని, ప్రశ్నించిన వ్యక్తుల మీద దాడులు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు కూడా లేదా. ఇది అసలు ప్రజాస్వామ్యమా లేదా పోలీస్ రాజ్య మా... ములుగు జిల్లాలలో అవినీతి అక్రమాల గురించి ప్రశ్నిస్తున్నందుకు మానాయకులను, కార్యకర్తలను అరెస్టు చేయడం హేయమైన చర్యగా భావిస్తున్నాం.. మాజీ రెడ్కో చైర్మన్ వై సతీష్ రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతలను గాలికి వదిలేసి కాంగ్రెస్ నాయకుల కు ప్రైవేట్ సైన్యం లాగా పోలీసు వ్యవహరించడం సిగ్గుచేటు అని అన్నారు. ములుగు జిల్లాలలో 11 మండలాల్లో మా నాయకులను కార్యకర్తలను ముందస్తుగా అరెస్టు చేయడం బిఆర్ఎస్ పార్టీ పక్షాన త్రీవంగా ఖండిస్తున్నాం. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సకినాల భవాని, గై రుద్రమదేవి అశోక్, మాజీ జెడ్పిటిసి రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, వేములపల్లి బిక్షపతి, సానికొమ్ము రమేష్ రెడ్డి, మల్క రమేష్, లింగాల రమణారెడ్డి,జిల్లా నాయకులు,మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మండల అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు,ప్రజాసంఘాలు తదితరులు పాల్గొన్నారు



## కంప్యూటర్ శిక్షణ పూర్తైన విద్యార్థులకు సర్టిఫికేట్స్ ఎంపీహెచ్డబ్ల్యూ క్యాపింగ్ వేడుకలు

**- పాల్గొన్న రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పసన్ బండ్రు శోభారాణి**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 07:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండల పెర్కిట్ లోని దుర్గాబాయి మహిళా శిశువు వికాస కేంద్రంలో కంప్యూటర్ శిక్షణ పూర్తయిన విద్యార్థులకు సర్టిఫికెట్స్, ఎంపిహెచ్డబ్ల్యూ క్యాపింగ్ వేడుకల్లో రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి, మేనేజింగ్ డైరెక్టర్ చంద్రకాంత్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ అంకిత్, మున్సిపల్ కమిషనర్ రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, సిడిపిఓ జ్యోతి, డిస్టిక్ మేనేజర్ ఇంద్ర మరియు కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కేజీవిపి అవంతిపురం పాఠశాలను సందర్శించిన మండల స్పెషల్ ఆఫీసర్ జూలకంటి వెంకటరెడ్డి



**తొలి అక్షరం/మిర్యాలగూడ ,జులై 7:** మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్.జూలకంటి వెంకట్ రెడ్డి కేజీబీవీ పాఠశాలను సందర్శించడం జరిగింది. సందర్శనలో భాగంగా వంట గదిలో వంట చేసే విధానం వంటకు ఉపయోగించే సరుకులు నాణ్యమైన వా కాదా పరిశించడం జరిగింది కూరగాయల నాణ్యత పరిసరాలు వంట చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు డ్రైనేజ్ , పాఠశాలకు క్రీడా మైదానం ప్యూరిఫైడ్ వాటర్ సౌకర్యం పాఠశాల రికార్డులు తనిఖీ చేయడం జరిగింది ఉపాధ్యాయులు బోధన చేసేటప్పుడు విద్యార్థులను ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు పాఠశాలలోని రికార్డులను తనిఖీ చేయడం జరిగింది విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ పార్వతి ని ఉపాధ్యాయులను సూచనలు చేయడం జరిగింది మధ్యాహ్నం విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది కార్యక్రమంలో మండల విద్యాధికారి లావూరి బాలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## మిర్యాలగూడలో శబరిష హెూటల్‌పై పోలీసులు తనిఖీలు

**- మద్యం బాటిల్లు పట్టివేత**

**తొలి అక్షరం/మిర్యాలగూడ జులై 7:** నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని హెూటల్ పై రూరల్ పోలీసులు దాడులు నిర్వహించి తనిఖీలు చేశారు అక్రమంగా నిల్వ ఉన్న మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ పట్టణంలోని రవీంద్ర నగర్ కాలనీలో రైల్వే స్టేషన్ రోడ్డు పక్కన ఉన్న శబరిష హెూటల్, టిఫిన్ సెంటర్ వద్ద హెూటల్ యజమాని అక్రమంగా బీర్లు, విస్కీ అమ్ముతున్నారని సమాచారంతో తనిఖీలు నిర్వహించారు.కాగా హెూటల్లో సుమారుగా 31 లీటర్ల వివిధ రకాల మద్యం, 28 లీటర్ల వివిధ రకాల విస్కీ బాటిల్ ఉన్నట్లుగా గుర్తించారు.మద్యం పార్టీలను సీజ్ చేసిన పోలీసులు హెూటల్ యజమాని బాణాల శ్రీనివాస్ రెడ్డి పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.




## ఆషాడంలో మునగాకు తినాలి

**● ఎందుకో ఇప్పుడు చూడండి ● ఓపిక చేసుకొని చదివేయండి మరి**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 07:** మునక్కాయలు నిత్యం మనం తినే ఆహారమే. అయితే మునక్కాయలే కాకుండా ఆకులోనూ అద్భుతమైన ఆరోగ్య యోజనాలున్నాయని పరిశోధనల్లో వెల్లడైంది. మునగాకులో ఎ, సి విటమిన్లు పుష్కలంగా వున్నాయి. మనం డబ్బులిచ్చి కొనే ఏ ఆకు కూరల్లోనూ మునగాకు స్థాయిలో ఈ విటమిన్లు వుండవు. అలాగే కాల్షియం, పాస్ఫరస్, ఐరన్ కూడా మునగాకులో పుష్కలంగా వుంటాయి. అసలు 4, 5 వేల ఏళ్ల నుంచే మన పూర్వీకులు మునగాకును మెడిసిన్ తయారీలో వినియోగిస్తున్నారంటే ఆ ఆకు గొప్పతనం ఇట్టే అర్థమవుతుంది. ఆయుర్వేదంలో 300లకు పైగా వ్యాధులను నయం చేయడానికి ఈ మునగాకును ఉపయోగిస్తారు. మునగాకుల్లో విటమిన్స్, ఎమినో యాసిడ్స్, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. క్యారెట్లు తింటే మాత్రమే వచ్చే విటమిన్ ఏని పది రెట్లు అధికంగా మునగాకు ద్వారా పొందొచ్చు. కళ్ల వ్యాధులకు సంబంధించిన మెడిసిన్‌లో మునగాకును వాడతారు. పాల నుంచి లభించే క్యాల్షియం 17 రెట్లు అధికంగా మునగాకు నుంచి వస్తుంది. పెరుగు నుంచి పొందే ప్రోటీన్లను 8 రెట్లు అధికంగా మునగాకు నుంచి పొందవచ్చు. అరటిపండ్ల నుంచి పొందే పొటాషియం 15 రెట్లు అధికంగా ఎండిన మునగాకు నుంచి పొందవచ్చు. మహిళలు రోజుకి 7 గ్రాముల మునగాకు పొడిని 3 నెలల పాటు రెగ్యులర్‌గా తీసుకుంటే 13.5 శాతం బ్లడ్ షుగర్ లెవల్స్ తగ్గాయని పరిశోధనల్లో తేలింది. థైరాయిడ్‌ను రెగ్యులేట్ చేసే న్యాచురల్ మెడిసిన్ మునగాకు. మునగాకులో ఉండే క్లోరోజెనిక్ యాసిడ్ ద్వారా బ్లడ్‌లో షుగర్ లెవల్స్‌ని కంట్రోల్ చేస్తుందట. మునగాకుల రసాన్ని పాలలో కలపి పిల్లలకు అందిస్తే వారి ఎముకలు బలంగా తయారవుతాయి.గర్భిణులు, బాలింతలకు ఇస్తే వారికి అవసరం అయిన కాల్షియం, ఐరన్, విటమిన్లు పుష్కలంగా లభిస్తాయి. తల్లులతోపాటు, పాలు తాగే పిల్లలు కూడా ఆరోగ్యంగా వుంటారు. పాలిచ్చే తల్లులకు మునగాకును కూరగా వండి పెడితే పాలు పెరుగుతాయి. గుప్పెడు మునగాకులను వంద మిల్లీలీటర్ల నీటిలో వేసి ఐదు నిమిషాలు ఆ నీటిని కాచి చల్లారనివ్వాలి. ఆ నీటిలో కొంచెం ఉప్పు, మిరియాలపొడి, నిమ్మరసం కలిపి తాగితే ఆస్థమా, టీబీ,దగ్గు తగ్గుతాయి. మునగాకు రసం ఒక చెమ్చా తీసుకుని దాన్ని గ్లాసు కొబ్బరినీళ్ళలో కలిపి, కాస్తంత తేనె కలిపి ఇస్తే విరోచనాలు తగ్గిపోతాయి. మునగాకు రసానికి నిమ్మరసాన్ని కలిపి ముఖానికి రాస్తే మొటిమలు, బ్లాక్ హెడ్స్ పోతాయి. ముఖ్యంగా కాల్షియం లోపాన్ని ఎదుర్కొనే మహిళలకు మునగాకు వరప్రదాయిని. అలాంటి వారు విరివిగా మునగాకును ఏదో ఒక రూపంగా ఉపయోగిస్తూ ఉంటే వారిలోని కాల్షియం పెరుగుతుంది. వందగ్రాముల మునగాకులో వుండే పోషక పదార్థాలు.. నీరు 75.9 శాతం, పిండి పదార్థాలు 13.4 గ్రా, ఫ్యాట్స్ 17 గ్రాములు, మాంసకృత్తులు 6.7 గ్రా, కాల్షియం 440 మిల్లీ గ్రా, పాస్ఫరస్ 70 మిల్లీ గ్రా, ఐరన్ 7 మిల్లీ గ్రా, 'సి' విటమిన్ 200 మి .గ్రా, ఖనిజ లవణాలు 2.3 శాతం,పీచు పదార్థం 0.9 మి గ్రా,ఎనర్జీ 97 కేలరీలు ఉంటాయి.

## నయా టెక్నాలజీ ...ఇక గంజాయి తాగే బ్యాచ్ కటకటాల పాలే

- గంజాయి కేసుల్లో కొత్త టెక్నాలజీ
- స్పాట్‌లోనే టెస్టులతో పట్టేస్తున్న పోలీసులు!
- త్వరలో ఏపీకి కూడా..నయా టెక్నాలజీ
- గంజాయి నిర్మూలనకు పోలీసుల సరికొత్త వ్యూహం
- రంగంలోకి యూరిన్ టెస్ట్ కిట్లు.. స్పాట్‌లోనే పరీక్షలు
- గంజాయి సేవించిన వారిని నిమిషాల్లో గుర్తింపు
- యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రారంభమైన వినియోగం
- పాజిటివ్ వస్తే నేరుగా పునరావాస కేంద్రానికి తరలింపు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 07:** తెలంగాణలో గంజాయి దందాను అరికట్టేందుకు ప్రభుత్వం, పోలీసు శాఖ మరో కీలక అడుగు ముందుకేసింది. గంజాయి సరఫరాదారులతో పాటు దానిని వినియోగించే వారిని కూడా గుర్తించేందుకు ఇప్పుడు సరికొత్త టెక్నాలజీని ప్రయోగిస్తున్నారు. గంజాయి సేవించారా? లేదా? అని స్పాట్‌లోనే తేల్చేసేందుకు వీలుగా యూరిన్ టెస్ట్ కిట్లను అందుబాటులోకి తెచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఈ విధానాన్ని ఇప్పటికే అమలు చేస్తున్నారు. జిల్లా పరిధిలోని చౌటుప్పల్, భువనగిరి, బీబీనగర్, యాదగిరిగుట్ట వంటి కీలక పోలీస్ స్టేషన్లకు ప్రభుత్వం ఈ యూరిన్ కిట్లను సరఫరా చేసింది. అనుమానం ఉన్న వ్యక్తుల మూత్ర నమూనాలను ఈ కిట్ల ద్వారా పోలీసులు పరీక్షిస్తున్నారు. పరీక్షలో పాజిటివ్‌గా తేలితే, ఆ వ్యక్తి గంజాయి సేవించినట్లు నిర్ధారించి, తదుపరి చర్యలు తీసుకుంటున్నారు. ఇటీవల భువనగిరి పట్టణంలో ఓ వ్యక్తికి ఇలాగే పరీక్ష చేయగా పాజిటివ్ అని తేలింది. ఈ పరీక్షల్లో పాజిటివ్‌గా తేలిన వారిని కేవలం కేసులు నమోదు చేయడమే కాకుండా వారిని మత్తు నుంచి బయటపడేసేందుకు పునరావాస కేంద్రాలకు (రిహాబిలిటేషన్ సెంటర్లకు) పంపిస్తున్నారు. మరింత కచ్చితమైన నిర్ధారణ కోసం వారి రక్త నమూనాలను కూడా సేకరించి ల్యాబ్‌కు పంపిస్తున్నారు. ఈ విధానం ద్వారా గంజాయి వినియోగదారులను గుర్తించడమే కాకుండా వారికి గంజాయి ఎక్కడి నుంచి వస్తోంది? ఎవరు సరఫరా చేస్తున్నారు? అనే కీలక సమాచారాన్ని రాబట్టి, గంజాయి నెట్‌వర్క్ మూలాలను నిర్మూలించాలని పోలీసులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

## బోళ్ళ శేఖర్ దశదినకర్మలో పాల్గొన్న యాదవ సంఘం అధ్యక్షులు కసిరబోయిన లింగయ్య యాదవ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 07:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఆరూర్ గ్రామంలో సోమవారం రోజున బోళ్ళ శేఖర్ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న యాదవ సంఘం అధ్యక్షులు కసిరబోయిన లింగయ్య యాదవ్, గొడ్డేటి సత్యం యాదవ్, మొదల లింగయ్య, కసిరబోయిన నరసింహా, సాయిమల్లు, గొడ్డేటి యాదయ్య, గడ్డల కొమురయ్య,తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట నియోజకవర్గం ఏర్పాటు చేయాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో ఎమ్మార్వోకి వినతి పత్రం

**● రామన్నపేట అసెంబ్లీ నియోజకవర్గ సాధన సమితి గౌరవ అధ్యక్షులు రెబ్బాసు రాములు**







**తొలి అక్షరం/రామన్నపేట జూలై 7:** రామన్నపేటలోని రహదారి బృంగ్లాలో రామన్నపేట అసెంబ్లీ నియోజకవర్గ సాధన సమితి అఖిలపక్ష ఆధ్వర్యంలో చర్చించి నియోజకవర్గ సాధన కోసం, ఉద్యమ కార్యాచరణ ఎలా చేయాలో చర్చించడం జరిగింది ,దానిలో భాగంగానే రామన్నపేట అసెంబ్లీ నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందు నిరసన వ్యక్తం చేసి ఎమ్మార్వో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నియోజవర్గ సాధన సమితి గౌరవ అధ్యక్షులు రెబ్బసు రాములు మాట్లాడుతూ 1952లో స్వాతంత్రం వచ్చిన తర్వాత రామన్నపేట అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పడి ఎందరో మహానుభావులు పాలించి, ఎమ్మెల్యేలుగా గెలుపొంది రామన్నపేటకు ప్రాతినిధ్యం వహించారు. 2008లో డిలిమిటేషన్ కమిటీ ఆధ్వర్యంలో రామన్నపేటని రద్దు చేయడం జరిగింది. ఇప్పుడు తిరిగి పునర్విభజనలో భాగంగా 2026 లో పాత నియోజకవర్గమైన రామన్నపేటను నియోజకవర్గ కేంద్రంగా అమలు చేసే అవకాశాలు ఉన్నందున చుట్టుపక్కల ఉన్న నారాయణపురం, చౌటుప్పల్, వలిగొండ, మోత్కూరు, చిట్యాల మండలాలని కలుపుకుని నియోజవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని అఖిలపక్ష ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. నియోజకవర్గం ఏర్పడేంతవరకు రామన్నపేట అసెంబ్లీ నియోజకవర్గ సాధన సమితి పోరాడుతుందని వారు డిమాండ్ చేశారు. నియోజకవర్గాన్ని సాదించుకోవడానికి అవసరమైతే కేంద్ర ప్రభుత్వాన్ని అయినా, రాష్ట్ర ప్రభుత్వాన్ని అయినా కదిలించి సాధించుకుంటామని అన్నారు, ప్రతిపక్షాల మద్దతూ కోరతామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీల అధ్యక్షులు ఎస్కే చాంద్ సార్ ఉద్యమ నాయకులు బొడ్డుపల్లి లింగయ్య, బిజెపి నాయకులు మాజీ ఎంపీటీసీ కన్నెగంటి వెంకటేశ్వరా చారి, యాదాసు లక్ష్మణ్, , టిడిపి మండల అధ్యక్షుడు ఎండి ఫజల్‌సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, ఎర్ర. రమేష్ గౌడ్, రామన్నపేట మాజీ ఉపసర్పంచ్ గంగాపురం యాదయ్య, సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు పరిటాల రవి గౌడ్, పి అర్ పి ఎస్ మండల అధ్యక్షులు వర్కాల గోపాల్, ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు నోముల శంకర్ టిఆర్ఎస్వి నాయకులు,జెట్టి శివ ప్రసాద్, డీఎస్పీ మండల అధ్యక్షులు బందెల అశోక్, బత్తుల సత్తయ్య, వీరమల్ల ముత్తయ్య, గడ్డం యాదగిరి, శ్రీ రామోజీ నరసింహ చారి, బొడ్డుపల్లి కాడయ్య, దండుగుల రాములు, బొడ్డు శంకరయ్య, పెండెం రవీందర్, మొగిలి కృష్ణ, కర్రె మల్లయ్య ,కూనూరు గోపాల్ తదితరులు పాల్గొన్నారు..

## ఏకాదశి నాడు శ్రీరామకృష్ణ సేవా సమితిలో లిఫ్ట్ ప్రారంభం

**● ఎన్ఆర్ఐ రవీందర్ రెడ్డి దాతృత్వం**



**తొలి అక్షరం/హనుమకొండ ప్రతినిధి(మహేందర్), జూలై7:** ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని హనుమకొండలోని శ్రీరామకృష్ణ సేవా సమితిలో సుమారు రూ.6.50 లక్షల విలువైన 'లిఫ్ట్ ఎలివేటర్' ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది.ఎన్ఆర్ఐ గాజులపల్లి రవీందర్ రెడ్డి తన తల్లి గాజులపల్లి సత్తమ్మ స్మారకార్థం ఈ లిఫ్టును బహూకరించగా ఆయన తండ్రి గాజులపల్లి గోపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభమైంది.ఈ సందర్భంగా జరిగిన ఆత్మీయ సమ్మేళనానికి సేవా సమితి అధ్యక్షులు కటంగూరి సత్యనారాయణ రెడ్డి అధ్యక్షత వహించారు.భగవాన్ శ్రీ రామకృష్ణ ధ్యాన మందిర నిర్మాణానికి లిఫ్ట్ బహూకరించిన దాతలకు సత్యనారాయణ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆధ్యాత్మిక, సామాజిక సేవా సంస్థలు ఏకమై ఓరుగల్లును సేవా రంగంలో ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హనుమకొండలోని సాయిబాబా దేవాలయ ట్రస్ట్ పిఆర్ఓ నిమ్మల శ్రీనివాస్, మహర్షి గోశాల నిర్వాహకులు సజ్జన రమేష్, శివానంద కల్చరల్ ట్రస్ట్ అధ్యక్షులు త్రిపురనేని గోపీచంద్, సాయి సేవా ట్రస్ట్ అధ్యక్షులు చిన్నాల రంగయ్య, ఆధ్యాత్మికవేత్త సౌమిత్రి లక్ష్మణాచార్య, ఖమ్మం రామకృష్ణ సేవా సమితి కార్యదర్శి సత్య ప్రసాద్ రాయ్, క్రెడాయ్ వరంగల్ చైర్మన్ ఎర్రబెల్లి తిరుపతి రెడ్డి, నూతన అధ్యక్షులు నాయిని అమరేందర్ రెడ్డి, యువ నాయకులు డి.విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు.దాత గాజులపల్లి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీరామకృష్ణ సేవా సంస్థకు లిఫ్ట్ బహూకరించడం తమ పూర్వజన్మ సుకృతమని, భవిష్యత్తులోనూ ఎన్ఆర్ఐ ల తరపున మరిన్ని సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమం అనంతరం ధర్మకర్తలను, వివిధ సామాజిక సంస్థల నిర్వాహకులను ఘనంగా సత్కరించారు. పలువురు వైద్యులు,యోగా గురువులు,సేవా సమితి సభ్యులు,భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పారంపర్య వైద్య మహా సంఘం ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 7:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలంగాణ రాష్ట్ర పరంపర్య వైద్య మహాసంగ ప్రథమ పరుచుకొస్తవంలో జాతీయ నిరంతర సాంప్రదాయ విజ్ఞాన సదస్సు యాదగిరిగుట్ట పట్టణంలో పద్మశాలి సత్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పురాతన భారతీయ వైద్య విధానాలను మూలికలు విత్తనాలు మొక్కలను పరిశీలించారు. ఆ తర్వాత కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఆధునిక జీవనశైలితో అనేక రోగాలు వస్తున్నాయని పురాతన భారతీయ వైద్య విధానంలో అన్ని అనారోగ్యాలకు పరిష్కారం ఉందన్నారు. మనకు పకృతిలో దొరికే మూలికలు మొక్కలు ఎన్నో రోగాలను ఔషధాలను పనిచేస్తాయి అన్నారు. ఇంగ్లీష్ మందుల కంటే పకృతి వైద్యం బాగుంటుందని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ వేడుకలో ఆంధ్రప్రదేశ్ ఫారం పర్య వైద్య మహా సంఘం గౌరవ అధ్యక్షులు చంద్రశేఖర్ రాజు, తెలంగాణ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ పతులు రఘుపతి, అలాగే ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కేరళ కర్ణాటక తమిళనాడు చత్తీస్గడ్ జార?ండ్ వివిధ రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో ఫారంపర్య వైద్యులు వైద్య పండితులు ఈ సదస్సులో పాల్గొన్నారు. పకృతి వైద్యం ప్రతి రోగాన్ని నయం చేస్తుంది అని వైద్యులు వైద్య కొండ సోమయ్య ట్రెడిషనల్ హెల్త్ బోనగిరి వైద్య పండితులని సన్మానించడం చాలా సంతోషకరంగా ఉందని భావిస్తూ యాదాద్రి భువనగిరి ప్రజలకు పకృతి వైద్యం పకృతి వైద్యం వలన కలిగే లాభాలు పకృతి వైద్యం వలన రోగాన్ని ఏ విధంగా తగ్గించుకోవాలి ఏ విధంగా ఆరోగ్యాన్ని మెరుగు పరచుకోవాలి అనే దానికి సంబంధించి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పరంపర వైద్యం సంఘ అధ్యక్షులు దొంతియాద్రి మహర్షి అధ్యక్షత వహించగా ప్రధాన కార్యదర్శి శ్రీ రామంచి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపురం గ్రామంలో వనమహోత్సవంలో భాగంగా మొక్క నాటి ప్రారంభించిన జిల్లా కలెక్టర్

- **గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పరిశీలించిన కలెక్టర్ హనుమంతరావు**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 07:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం తిమ్మాపురం గ్రామంలో సోమవారం రోజున గ్రామ పంచాయతీ ఆవరణలో మహిళ సంఘం అధ్యక్షురాలు మరియు వివోకే కలెక్టర్ ఎం హనుమంతరావుకు పూల మొక్కను అందించి శాలువా కప్పి సన్మానించారు. ఆ తర్వాత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమాహోత్సవం కార్యక్రమంలో భాగంగా మందార మొక్కను నాటి మొక్కకు నీటిని పోసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని అన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను మండలంలో మోడల్ విలేజ్ గా తీసుకుని లబ్ధిదారులను గుర్తించి 31ఇండ్లను మంజూరు చేయడం జరిగింది. ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణం పురోగతిని పరిశీంచటానికి గ్రామంలో పర్యటించి ఇళ్లు మంజూరైన లబ్ధిదారులను



కలిసి వారిని ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ఏమైనా సమస్యలు ఎదుర్కొంటున్నారా అని అడుగా లబ్ధిదారులు ఏమీ లేవని ఇళ్లు వచ్చిన లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. మహిళ సంఘ బంధం నుంచి ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకుంటున్న సంఘంలో ఉన్న సభ్యులకు లోను ఇప్పించి ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు సహకారాన్ని అందించాలనీ తెలిపారు. ప్రభుత్వం అందించే డబ్బులతోనే ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని సూచించారు. అనంతరం మహిళ సంఘం అధ్యక్షురాలు మహిళ సంఘానికి భవనం కావాలని కోరగా సానుకూలంగా స్పందిస్తూ పరిశీలిస్తానని అన్నారు. గ్రామస్తులు నీటి కోరత ఏర్పడింది నీటిని సరఫరా చేయాలని అడుగగా



వెంటనే మిషన్ భగీరథ డిఈని చరవాణిలో సంప్రదింపులు జరిపి గ్రామానికి మంగళవారం రోజు వచ్చి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. వీరివెంటా మండల ప్రత్యేక అధికారి ఎం రాజారామ్, ఎంపిడిఓ జె రాములు నాయక్, డిప్యూటీ తహసీల్దార్ ఫసీయోద్దీన్, ఎంఆర్ఐ మల్లికార్జున్ రావు, ఏపీఓ బి రమేష్ గౌడ్, హౌసింగ్ ఏఈ రవి చంద్ర, ఐకేపీ సీసీ లోడి భాస్కర్ గౌడ్,పంచాయతీ కార్యదర్శి సిహెచ్ జనరంజన్, అంగన్వాడీ టీచర్ బట్టు వైష్ణవి, సంఘ బంధం అధ్యక్షురాలు కొసన పావని, వివోకే ఎన్ సరిత, ఉపాధి హామీ ఏఫ్ఏ ఎన్ రవిందర్ రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది కోల మచ్చగిరి, దేవరాజు రాజశేఖర్, వేముల రాములమ్మ,ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య కురుమ విగ్రహానికి భూమి పూజ కార్యక్రమం..

- **ఉమ్మడి వరంగల్ జిల్లా కురుమ సంఘం ఇన్చార్జ్ దయ్యాల శ్రీనివాస్ కురుమ**




**తొలి అక్షరం/నెక్కొండ జూలై 7:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పెద్ద కొర్పోల్ గ్రామంలో బహుజనుల ముద్దుబిడ్డ, తెలంగాణ తొలి అమరుడు, రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య కురుమ,విగ్రహా స్థాపనకు భూమి పూజ నిర్వహిస్తున్నాము. బహుజనులు, దొడ్డి కొమురయ్య అభిమానులు, ఉద్యమకారులు, మేధావులు, విద్యార్థులు, యువకులు, సబ్బండ వర్గాలు ఇదే ఆహ్వానంగా భావించి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ కురుమ సంఘం నాయకులు ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు బోడపట్ల నారాయణ మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా కురుమ సంఘం ఇన్చార్జి దయ్యాల శ్రీనివాస్ కురుమ మరియు గ్రామ పెద్దమనిషి దయ్యాల వీరమల్లు సార్ల్లు దయ్యాల కట్టయ్య,దయ్యాల రామచంద్రయ్య, దయ్యాల బిక్షపతి కోరే యాదగిరి,బుడిగొండ కుమార స్వామి కొమురయ్య చంద్రయ్య అనిల్ వీరస్వామి మరియు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# పాఠశాల విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించిన సాఫ్ట్వేర్ ఇంజనీర్



**తొలి అక్షరం/నెక్కొండ జూలై 7:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి జూన్ మాసంలో నిర్వహించబడిన బడిబాట కార్యక్రమంలో భాగంగా నెక్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గుంద్రపల్లి మరియు మడిపల్లి గ్రామాలను సందర్శించినప్పుడు గ్రామస్తులు తమ పిల్లలను నెక్కొండ పాఠశాలకు పంపుటకు సుముఖతను వ్యక్తపరిచారు కానీ సరైన రవాణా సౌకర్యం లేనందువలన మరియు పేదరికం కారణంగామేము మా పిల్లలను పంపుటకు వెనుకంజ వేస్తున్నామని తెలియజేయడం జరిగినది వెంటనే నెక్కొండ హైస్కూల్లో ఆంగ్ల ఉపాధ్యాయులుగా పనిచేయుచున్న వంగర లక్ష్మణ్ గారి చొరవతో తన చిన్ననాటి మిత్రులు సాఫ్ట్వేర్ ఇంజనీర్ జుత్తి కిరణ్ ప్రసాద్ గారు ముందుకు వచ్చి పిల్లలకు రవాణా సౌకర్యం కల్పించుటకు నేను సిద్ధంగా ఉన్నానని తెలియజేయడం జరిగినది ఈ విధంగా గుంద్రంపల్లి మరియు మడిపల్లి గ్రామాల నుండిప్రతిరోజు వారి తల్లిదండ్రులు హైస్కూల్ కు రావడం జరుగుచున్నది. అందుకుగాను 10 మంది పిల్లలకు వారి తల్లిదండ్రులు రవాణా కోసం ఒక ఆటోను ఏర్పాటు చేసి పిల్లలను పాఠశాలకు పంపిస్తున్నారు జరుగుతున్నది. ఇందుకుగాను నెలకు 6500 రూపాయల చొప్పున ఆటోకు చెల్లించడం జరుగుతున్నది. ఈ విధంగా లక్ష్మణ్ యొక్క మిత్రులు కిరణ్ ప్రసాద్, ముందుకు రావడం చాలా సంతోషదాయకం మరియు పిల్లల చదువుకు తోడ్పడడం చెప్పుకోదగ్గ విషయం ఇందుకుగాను గుంద్రపల్లి గ్రామస్తులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు కిరణ్ ప్రసాద్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగారావు ఉపాధ్యాయులు లక్ష్మణ్ ,వినయ్ కుమార్, నరసయ్య ,వెంకటేశ్వర్లు ,శ్రీదేవి ,విజయలక్ష్మి ,ఐలయ్య ,లక్ష్మి ,మరియు గుంద్రపల్లి గ్రామస్తులు యాకూబ్ మరియు మడిపల్లి గ్రామస్తులుయాకూబ్ అలీ పాల్గొన్నారు.

# వ్యాపార రంగంలో వృద్ధి చెందాలి

- **సాయి గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**
- **హాజరైన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి తదితరులు**





**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 07:** రాయికల్ టోల్ గేట్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన సాయి గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ప్రారంభించి, ప్రోప్రేటర్ వెంకటేష్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రెస్టారెంట్ విజయంతంగా ముందుకు నడవాలని రాబోయే రోజుల్లో వ్యాపార రంగంలో ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరాలని వారికి భగవంతుని ఆశీస్సులు ఎల్లపుడు తోడుండాలని కోరుకుంటున్నాను అని అన్నారు. నాణ్యత ప్రమాణాలతో కస్టమర్లకు సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, పీఏసీఎస్ చైర్మన్ బక్కన్న యాదవ్, మాజీ మన్సిపల్ వైస్ చైర్మన్ నటరాజ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, శ్రీధర్ రెడ్డి, నాయకులు పాండురంగారెడ్డి, వీరేశం గుప్తా, యాదయ్య గౌడ్, ఒగ్గుల రవి, అంచ రాజు, భువనేశ్వర్ రెడ్డి, గుండు అశోక్, రాములు, నరేష్ యాదవ్, రవీందర్, చందూలాల్ తదితరులు పాల్గొన్నారు.

నేటికి అన్నప్రసాద వితరణ14వ వారం

# దేవతామూర్తుల సన్నిధిలో అన్న ప్రసాదవితరణ

- **అన్న ప్రసాద వితరణ దాత అక్షయ వెజిటబుల్స్ బొబ్బిలి రమేశ్ , మరియు చెన్నరపు చంద్రుడు**




**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 07:** నేటి అన్న ప్రసాద వితరణ దాత అక్షయ వెజిటబుల్స్ బొబ్బిలిరమేశ్ , మరియు చెన్నరపు చంద్రుడు.పట్టణంలోని శ్రీ శివ మారుతి అయ్యప్ప గీతా అయ్యప్ప మందిరంలో కల్పవృక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం జరుగుతున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా నేడు దాత అక్షయ వెజిటేబుల్స్ బొబ్బిలి రమేశ్ మరియు చెన్నారపు చంద్రుడు ద్వారా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం దేవతామూర్తుల సన్నిధిలో జరగనుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాలలో అన్నదానం ఎంతో గొప్పదని, అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్నారు. ప్రతి సోమవారం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన నిర్వాహకులు నాగిళ్ల కుమారస్వామికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ అన్నదాన కార్యక్రమానికి సంబంధించి పుట్టినరోజు కార్యక్రమాలు, ఇతర వేడుకల సందర్భంగా అన్న ప్రసాద వితరణ చేయాలనుకునే దాతలు ఆలయ నిర్వహకులను సంప్రదించవచ్చు. ఈ కార్యక్రమానికి శ్రీ శివమారుతీ మందిరం అధ్యక్షులు లష్కర్ ఆంజనేలు,రేటికల్ నందీశ్వర్ ,దాస కృష్ణయ్య,నాగిళ్ళ ప్రమీల, నాగిళ్ల కిషోర్,నాగిళ్ళ సుభాషిణి, బొబ్బిలి రమేష్,చెన్నారపు చంద్రుడు, మల్లికార్జున్, మోగి శ్రీధర్,అగ్గనూరు నందు,కజ్జం శ్రీనాథ్, పాండు, దేవదాస్, ఆలయ మేనేజర్ రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.




# దేశ రక్షణ కోసం జూన్ 9న జరిగే ఐక్య ఉద్యమంలో పాల్గొని జయప్రదం చేద్దాం

- **వృత్తిదారుల సంఘం మండల కన్వీనర్ వేముల బిక్షం**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 07:** కార్మిక, రైతు,ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జూన్ 9న జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని వృత్తి దారుల సంఘం మండల కన్వీనర్ వేముల బిక్షం, రైతు సంఘం మండల కార్యదర్శి తుమ్మల సత్యనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం రోజున మండల కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో రాచమల్ల సత్తయ్యఅధ్యక్షతన ప్రజా సంఘాల పోరాట వేదిక సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వేముల బిక్షం మాట్లాడుతూ కార్పొరేట్లకు దేశ సంపదను కట్టబెట్టేందుకే బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను మారుస్తూ, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు. దేశ వ్యాప్తంగా 44 కోట్ల మంది కార్మికులు బీజేపీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సార్వత్రిక సమ్మె చేస్తున్నారని తెలిపారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరల చట్టం చేయాలని, అధిక ధరలు తగ్గించాలని, ఉపాధి హామీ చట్టం రక్షణకు, మహిళలపై జరుగుతున్న దాడులు ఆపాలని డిమాండ్ చేస్తూ అన్ని వర్గాల ప్రజలు సమ్మెలో భాగస్వామ్యం కావాలని అన్నారు. వ్యవసాయ రంగంలోకి కార్పొరేట్ శక్తులను తీసుకురావడం కోసం మోడీ ప్రభుత్వం మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చిందని విమర్శించారు. దేశాన్ని కాపాడేందుకు కార్మికులు, కర్షకులు ఐక్యమై సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో రైతు సంఘం మండల కార్యదర్శి తుమ్మల సత్యనారాయణ రెడ్డి,నాయి బ్రాహ్మణ మండల గౌరవ అధ్యక్షులు రాచమల్ల సత్తయ్య, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ మండల కమిటీ సభ్యులు కోలాపు నరసయ్య, సిఐటియు మండల కమిటీ సభ్యులు ఏపూరి బుగ్గ రాములు, దొంతర బోయిన రవి, కె నవీను, తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుడు కుటుంబానికి ఆర్థిక సహాయం

**తొలి అక్షరం/బేతంచెర్ల (జులై 7):** బేతంచర్ల మండల చెందిన రమేష్,కుటుంబానికి ఆయనతోపాటు వెల్దుర్తి జిల్లా పరిషత్ హైస్కూల్లో పదవ తరగతి 2007-2008 బ్యాచ్ స్నేహితులు తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందించారు. స్నేహి తులంతా కలిసి సేకరించిన రూ55 వేలు నగదును ఆకుటుంబానికిఅందజేసి అండగా ఉంటామని భరోసాన్నిచ్చారు.



# గుంతలు ,బురదమయంగా మారిన రోడ్డును మరమ్మత్తు చేయాలి

- సిపిఎం ఆధ్వర్యంలో సొంత ఖర్చుతో మట్టి,డస్ట్ పోసి శ్రమదానం
- సమస్య పరిష్కారం చేయకపోతే ఆందోళన తప్పదు
- సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యుడు కందుల హనుమంతు




**తొలి అక్షరం/రామన్నపేట జులై 7:** రామన్నపేట–కొమ్మాయిగూడెం దారిలో విజయ హాస్పిటల్ నుండి స్థానిక పోలీస్ స్టేషన్ వరకు అండర్ డ్రైనేజీ నిర్మాణం చేసి గుంతల మాయంగా మారిన రోడ్డును మరమ్మత్తులు చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యుడు కందుల హనుమంతు,పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్ డిమాండ్ చేశారు. సిపిఎం పట్టణ శాఖ ఆధ్వర్యంలో సొంత నిధులతో మట్టి,డస్ట్ పోసి గుంతలు పూడ్చి స్వయంగా సిపిఎం కార్యకర్తలు శ్రమదానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ అనేకమంది నిత్యం ప్రయాణం చేసే ప్రధానమైన రహదారి కావడంతో హాస్పటల్ నుండి వచ్చే మురికి నీరు విడుదలతో రోడ్డంతా బురదమయంగా మారి పాదాచార్లకు,వాహనదారులకు ఇబ్బందిగా మారుతున్న అనేకసార్లు విన్నవించిన ఆర్%డ% బి అధికారులు పెడచెవిన పెట్టడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. డ్రైనేజీ నిర్మాణం కోసం శిలాఫలకం వేసిన రెండు నెలలు కావస్తున్న ఇప్పటికీ నిర్మాణం జరగలేదని వెంటనే డ్రైనేజీ నిర్మాణం చేసి నూతన రోడ్డు వేసి ప్రజల సమస్యలు పరిష్కారం చేయాలని లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆర్%డ% బి కార్యాలయం ముందు ప్రజలతో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు గొరిగే సోములు , బావండ్లపల్లి బాలరాజు,డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు శానకొండ రామచంద్రం,నాయకులు అప్పం సంతోష్,ఆముద ఆంజనేయులు, రసాల రమేష్, వేముల మల్లేశం, పల్లె సత్యం ,బాబుచారి,బోల్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# సమాజంలో తల్లి ప్రేమను మించింది లేదు.. అమ్మల్లాంటి మహిళల కోసం నేను అండగా ఉంటా..

- మహిళల కమిట్మెంట్ చాలా గొప్పది వారి కుటుంబం కోసం తమ జీవితాన్ని త్యాగం చేస్తారు
- ఈ రోజుల్లో మహిళలు రానించని రంగం లేదు, యుద్ధ విమానాలు నడుపుతున్నారు, యుద్దాల్లో పాల్గొంటున్నారు
- మీ భర్త తప్పు చేస్తే నిలదీయ్యండి వినకపోతే నాకు చెప్పండి
- మహిళలను హింసించె వారు ఇప్పటికైనా మారాలి
- మహిళలు ధైర్యంగా ఉండాలి భర్త వైఖరిని మార్చాలి కుటుంబం గురించి అర్థం అయ్యేలాగా వివరించాలి
- ఉచితకుట్టు శిక్షణ ధ్రువపత్రాల పంపిణీ కార్యక్రమంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 07:** సమాజంలో తల్లి ప్రేమను మించింది లేదని, అమ్మలాంటి మహిళలకు అండగా ఉంటానన్నారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మహిళల కమిట్మెంట్ చాలా గొప్పదని వారి కుటుంబం కోసం తమ జీవితాన్ని త్యాగం చేస్తారని.. ఈ రోజుల్లో మహిళలు రానించని రంగమే లేదని యుద్ధ విమానాలు నడుపుతూ యుద్దాల్లో పాల్గొంటున్నారు అని గుర్తుచేస్తూ.. మీ భర్త తప్పు చేస్తే నిలదీయ్యండని వాళ్ళు వినకపోతే నాకు చెప్పండన్నారు.. .మహిళలను హింసించె వారు ఇప్పటికైనా మారాలని మహిళలు ధైర్యంగా ఉండి భర్త వైఖరిని మార్చి కుటుంబం గురించి అర్థం అయ్యేలాగా వివరించాలన్నారు. మునుగోడు నియోజకవర్గం, యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో మదర్ ఎడ్యుకేషన్ %డ% రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచితకుట్టు శిక్షణ ధ్రువపత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మహిళలకు ఉచిత




కుట్టు శిక్షణ ధ్రువపత్రాలను అందజేశారు. మహిళా ఫౌండేషన్ ప్రారంభించడం ఆనందంగా ఉందని ఉచితంగా కుట్టు శిక్షణ తీసుకున్న మహిళలను అభినందించారు.చౌటుప్పల్ మున్సిపాలిటీలో 67% మంది మహిళలు శిక్షణ పొందేలా తోడ్పాటును అందించిన సంధ్య రెడ్డి సేవలు మర్చిపోకూడదని ఇలాంటి వారికీ నా సహకారం, ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు. మహిళలు ఉచితాలు అడగడం లేదు వాళ్ళ కాళ్ళ పైన కష్ట పడతారు అదే కోరుకుంటున్నానన్నారు.పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ చూపిన వారికి పురస్కారాలు అందజేసిన కార్యక్రమంలో 80% మంది విద్యార్థినులు ఉన్నారని గుర్తుశారు.ఇంటికి మహాలక్ష్మి లాంటి స్త్రీ కష్టాల్లో కుంగిపోవొద్దని, కుటుంబ పరిస్థితి ఎంత దీనంగా మారిన నా లాంటి వారిని ఆశ్రఇస్తే ఆర్థిక సహకారం అందచేస్తానని.. వేల మంది మహిళలకు నేను ధైర్యం చెప్పి నాచేతనైనా సహకారం అందించానన్నారు. నేను మునుగోడు నియోజకవర్గంలో బెల్ట్ షాపుల నిర్మూలనను సాధ్యం చేశానని మహిళలు ఇప్పుడు సంతోషంగా ఉన్నారని అన్నారు.మా అమ్మ పేరిట కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా 15 కోట్లతో వృద్ధాశ్రమం స్థాపించానని కరోనా సమయంలో కోట్లాది రూపాయలతో నిత్యావసర సరుకులు అందించానని 25 లక్షలతో విద్యలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ప్రోత్సహించడానికి నగదు బహుమతి ఇచ్చానని వలిగొండ రోడ్ లో ఒక ఎకరం స్థలాన్ని ప్రభుత్వం తరపున కేటాయించి స్కిల్ డెవలప్మెంట్ కోసం అవసరమైతే 5 కోట్ల వరకు ఖర్చు చేసి భవనం కట్టిస్తానని హామీ ఇచ్చారు.

# యాకూబ్ నాయక్ సేవలు గొప్పవి

- మంచి పేరుతో బదిలీ అయిన యాకోబు నాయక్
- ఉద్యమ కారుల ఫోరం మండల అధ్యక్షులు రామన్నపేట తొలి అక్షరం రిపోర్టర్ నోముల శంకర్




**తొలి అక్షరం/రామన్నపేట జులై 7:** రామన్నపేట ఎంపీడీవో యాకూబ్ నాయక్ ఉమ్మడి నల్గొండ జిల్లాకు బదిలీ అయినారురామన్నపేట ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంలో తన మార్కు చాటుకున్నారుప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అధికారులకు సలహాలు సూచనలు ఇస్తూ ప్రతి గ్రామంలో ఉన్న ప్రత్యేక అధికారిని సెక్రెటరీ వివిధ పార్టీల నాయకులను ప్రజలను కలుపుకొని గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపినారురామన్నపేట మండలానికి చెందిన ఏరియా హాస్పిటల్ పర్యవేక్షిస్తూ జిల్లా కలెక్టర్ ఎవరైనా సరే వారి సలహాలు సూచనలు తీసుకుంటూ ప్రతినిత్యం పర్యవేక్షిస్తూ వైద్యులకు సలహాలు సూచనలు ఇస్తూ పేద ప్రజలకు వైద్యం అందించాలని వారిని ప్రోత్సహిస్తూ తన మార్కు చాటుకున్నారుగ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఆశా వర్కర్లకు అంగన్వాడీ టీచర్లకు పల్లె దావ కాన డాక్టర్లకు సలహాలు సూచనలు ఇస్తూ గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకువివిధ రకాల వృద్ధులకు పౌష్టి కాహారం అందించడంలో నాణ్యమైన వైద్యం అందించడంలో తన మార్కు చాటుకున్నారు గ్రామీణ ప్రాంతాల్లో జరిగే మూఢనమ్మకాలపై ఒక అధికారిక ఇలాంటివి ప్రోత్సహించదు అని గ్రామీణ ప్రాంత వాసులకు అధికారులకు సలహాలు సూచనలు ఇస్తూ అవగాహన సదస్సులు ఏర్పాటు చేసినారురాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎలాంటి తారతమ్యాలు లేకుండా ప్రభుత్వం ఇచ్చిన సలహాలు సూచనలు పాటిస్తూ ప్రజలందరినీ కలుపుకుంటూ కమిటీలను ఏర్పాటు చేసి తన మార్కు చాటుకున్నారుప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమంలో ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా తీసుకున్న గ్రామాన్ని ప్రభుత్వానికి ఎలాంటి చెడ్డ పేరు లేకుండా 87 ఇండ్లను పూర్తిచేసి తన మార్పు చాటుకున్నారు మండల వ్యాప్తంగా సుమారు 600 ఇండ్లకు పైగా నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసి ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా ప్రజల మనసు గెలుచుకు న్నారు ఏది ఏమైనా బడుగు బలహీన వర్గాల ఒక బహుజన ముద్దుబిడ్డ రామన్నపేట మండలానికి ఎంపీడీవోగా పనిచేసి ప్రజల చేత మంచి మనిషిగా అధికారుల చేత మంచి మనిషిగా ప్రభుత్వానికి ఎలాంటి చెడ్డ పేరు లేకుండా అధికారులతో కలిసి మెలిసి ఉంటూ ప్రజలతో నిత్యం వారి సమస్యలను తీర్చుతూ రామన్నపేట అధికారిక సేవలు అందించినందుకు మీకు కృతజ్ఞతలు రాబోయే రోజుల్లో ఉన్నత అధికారగా ఉండాలని కోరుకుంటు ప్రజల మనసు గెలుచుకున్న ఒక గొప్ప అధికారికిహర్ధిక శుభాకా ంక్షలుమీ నోముల శంకర్ఉద్యమకారులఫోరం మండల అధ్యక్షులు రామన్నపేటతొలి అక్షరం రిపోర్టర్

# కుష్టువ్యాధి నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**జిల్లాలో రాష్ట్ర బృందం పర్యటన**




**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూలై 7:** కుష్టు వ్యాధి నిర్మూలనలో భాగంగా సోమవారం మహబూబాబాద్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, కంబాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను రాష్ట్ర కుష్టు వ్యాధి నిర్మూలన బృందం సభ్యులు లెప్రసీ ప్రోగాం ఆఫీసర్, డా. విజయ్ కుమార్ తో కలిసి పరిశీలించారు.సమాజంలో కుష్టువ్యాధి నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని, ఈ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి తగిన చికిత్స పొందితే పూర్తిగా నిర్మూలించవచ్చని, ఈ వ్యాధికి సంబందించి ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎం.డి.టి( ఏం డి టి) చికిత్స అందుబాటులో ఉందని, భాదితులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వాటిని పూర్తిగా నయంచేసుకోవచ్చని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కుష్టు వాధి నియంత్రణ ప్రోగ్రాం ఆఫీసర్ .డా, విజయ్ కుమార్, డీపీఎంవో ( డిపిఎండి) వెంకటేశ్వరాచారి, సకలారెడ్డి, శ్రీనివాసరెడ్డి, డా.మౌనిక ,హెచ్. ఇ.ఓ. శ్రీనివాస్, హెచ్.వి. పుష్పలీల, పి.డి.ఎమ్. ఓలు ఎమ్.ఎల్.హెచ్.పిలు, ఆరోగ్య కార్య కర్తలు, ఆశాలు పాల్గొన్నారు.

# ఐదు బంగారు పతకాలతో అరుదైన ఘనత సాధించిన డా.నలిన్ చౌదరి

- న్యాయశాస్త్రం విద్యారంగంలో తన అంకితభావాన్ని చాటుకున్న డా.నలిన్ చౌదరి
- నిరుపేదలకు ఉచిత న్యాయ సలహాలు అందించడమే తన లక్ష్యం










KAKATIYA UNIVERSITY
Vidyaranyapuri, WARANGAL - 506 009 - Telangana - India.

GOLD MEDAL AWARD CERTIFICATE

This is to certify that Nalin Choudhary Son/Daughter of Tej Narayan Choudhary has been awarded the gold medal for the year 2018 at XXIII Convocation held on 7th July, 2025 with the citation Sri Ganesh Narayan Memorial Gold Medal awarded annually to the candidate who secures first class in first attempt in all the three years of LL.B. Examination and secures highest marks in "Criminal Procedure Code".

Controller of Examinations

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూలై7:** వృత్తిరీత్యా ప్రముఖ న్యూరాలజిస్టు అయిన డాక్టర్ నలిన్ చౌదరి సోమవారం కాకతీయ యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవంలో న్యాయశాస్త్రంలో అద్భుతమైన ఆరు బంగారు పతకాలను సాధించి అందరి దృష్టిని ఆకర్షించారు.ఎల్ఎల్బి లో మూడు, ఎల్ఎల్ఎంలో రెండు బంగారు పతకాలను అందుకున్న డాక్టర్ నలిన్ చౌదరి, విద్యారంగంలో తన అంకిత భావాన్ని చాటుకున్నారు.ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్, కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ తో పాటు డాక్టర్ చౌదరి కూడా పాల్గొన్నారు.వైద్య వృత్తిలో ఉంటూనే న్యాయశాస్త్రంపై అమితమైన ఆసక్తిని పెంచుకున్న డాక్టర్ నలిన్ చౌదరి, ప్రస్తుతం గీతం యూనివర్సిటీలో న్యాయశాస్త్రంలో పిహెచ్డి చేస్తున్నారు. సమాజ సేవ పట్ల తనకున్న అంకితభావాన్ని చాటుకుంటూ, నిరుపేదలకు ఉచిత న్యాయ సలహాలు అందించడమే తన లక్ష్యమని డాక్టర్ చౌదరి తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ నలిన్ చౌదరి మాట్లాడుతూ.... వైద్యుడిగా ప్రజల శారీరక ఆరోగ్యం కోసం కృషి చేస్తున్నాను.ఇప్పుడు న్యాయశాస్త్రంలో నాకున్న జ్ఞానాన్ని ఉపయోగించి, సమాజంలోని బలహీన వర్గాలకు న్యాయం అందించాలని లక్ష్యంగా పెట్టుకు న్నాను. ఈ బంగారు పతకాలు నా ప్రయత్నాలకు ప్రోత్సాహాన్ని ఇస్తాయి అని పేర్కొన్నారు.కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ చౌదరిని అభినందిస్తూ...డాక్టర్ నలిన్ చౌదరి వంటి బహుముఖ ప్రజ్ఞాశాలిని కలిగి ఉండటం మా యూనివర్సిటీకి గర్వకారణం.వారి కృషి, నిబద్ధత అందరికీ ఆదర్శప్రాయం అని అన్నారు.తెలంగాణ గవర్నర్ కూడా డాక్టర్ చౌదరిని ప్రశంసిస్తూ సమాజ సేవ పట్ల ఆయనకున్న నిబద్ధతను కొనియాడారు.ఈ అరుదైన విజయం వైద్య, న్యాయ రంగాలకు సరికొత్త స్ఫూర్తిని ఇస్తుందని పలువురు అభిప్రాయపడు తున్నారు. డాక్టర్ నలిన్ చౌదరి తన న్యాయ విద్యను కొనసాగిస్తూ, భవిష్యత్తులో నిరుపేదలకు ఉచిత న్యాయ సేవలను అందించి సమాజానికి పెద్ద ఎత్తున సేవ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

## టీయూఎఫ్ఐడిసిలో చల్లా నరసింహారెడ్డి

# దార్శనిక.. నాయకత్వ పటిమ

### - పరివర్తనాత్మక ప్రగతికి ఒక సంవత్సరం పూర్తి

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),జూలై7:** తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీయూఎఫ్ఐడిసి) ఛైర్మన్‌గా చల్లా నరసింహారెడ్డి బాధ్యతలు చేపట్టి నేటికి ఒక సంవత్సరం పూర్తయింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని, తెలంగాణ రాష్ట్రంలో పట్టణ మౌలిక సదుపాయాల బలోపేతానికి ఆయన చేసిన అంకితభావమైన సేవలు,సాధించిన అద్భుత విజయాలకు రెడ్డి దార్శనిక నాయకత్వంలో టీయూఎఫ్ఐడిసి పట్టణ అభివృద్ధి రంగంలో గణనీయమైన మార్పులను తీసుకువచ్చింది. **కీలక పట్టణ అభివృద్ధి ప్రాజెక్టులు:** ఒక సమగ్ర విశ్లేషణ చల్లా నరసింహారెడ్డి సారథ్యంలో, టీయూఎఫ్ఐడిసి అనేక కీలక పట్టణ అభివృద్ధి ప్రాజెక్టులను విజయవంతంగా ముందుకు నడిపింది. మార్చి 1, 2025 నాటి సారాంశం టీయూఎఫ్ఐడిసి (జీఓ. 51) పనుల వివరాలు నివేదిక ఈ ప్రగతికి నిదర్శనం. ఈ నివేదిక ముఖ్యంగా మహబూబ్‌నగర్, రంగారెడ్డి డివిజన్‌లలో సాధించిన పురోగతిని స్పష్టం చేస్తుంది. ఇది పట్టణ జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో టీయూఎఫ్ఐడిసి నిబద్ధతను తెలియజేస్తుంది. **మహబూబ్‌నగర్ డివిజన్‌లో అద్భుతమైన ప్రగతి:** మహబూబ్‌నగర్ డివిజన్లో పనుల కేటాయింపు క్లియరెన్స్‌లో గణనీయమైన అభివృద్ధి నమోదైంది. మహబూబ్‌నగర్ పట్టణ స్థానిక సంస్థ (యూఎల్బి)లో 46 పనుల కోసం రూ. 11,900 లక్షలు కేటాయించగా, వాటిలో రూ. 3,508 లక్షల విలువైన 24 పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. మరో రూ. 2,665 లక్షల విలువైన 5 పనులు పురోగతిలో ఉన్నాయి. ఇదేవిధంగా, భూత్‌పూర్,



జడ్చర్ల, నారాయణపేట, మక్తల్,ఆలంపూర్ వంటి ఇతర (యూఎల్బీ)లలో కూడా వివిధ ప్రభుత్వ ఉత్తర్వుల క్రింద పనుల క్లియరెన్స్ పూర్తి చేయడంలో చెప్పుకోదగిన పురోగతి సాధించ బడింది. మహబూబ్‌నగర్ డివిజన్ మొత్తంగా రూ. 72,251 లక్షలు కేటాయించగా టియూఎఫ్ఐడిసి ద్వారా రూ. 71,911 లక్షల విలువైన 358 పనులు క్లియర్ చేయబడ్డాయి. వీటిలో రూ. 30,199. 50 లక్షల విలువైన 196 పనులు పూర్తయ్యాయి, రూ. 16,411.50 లక్షల విలువైన 60 పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి. **రంగారెడ్డి డివిజన్‌లో వేగవంతమైన పనులు:** రంగారెడ్డి డివిజన్ కూడా పట్టణ మౌలిక సదుపాయాల కల్పనలో గణనీయమైన కార్యకలాపాలను నమోదు చేసింది. పెద్దా అంబర్‌పేట, షాద్‌నగర్, ఇబ్రహీంపట్నం, శంకర్‌పల్లి, కొత్తూరు, ఆమనగల్, జల్‌పల్లి, శంషాబాద్, ఆదిబట్ల, తుర్కయాంజల్, బడంగ్‌పేట, జిల్లెలగూడ, మీర్‌పేట, తుక్కుగూడ,తాండూర్, వికారాబాద్, పరిగి, కొడంగల్, మరియు జవహర్‌నగర్/మేడ్చల్ వంటి(యూఎల్బీ) లన్నింటిలో ప్రాజెక్టులు కేటాయించబడి, పనులు ప్రారంభమయ్యాయి. షాద్‌నగర్‌లో 50 పనులకు కేటాయించిన రూ. 6,100 లక్షల నుండి, రూ. 1,338. 50 లక్షల విలువైన 8 పనులు పూర్తయ్యాయి. ఇబ్రహీంపట్నంలో రూ. 275 లక్షల విలువైన 4 పనులు పూర్తయ్యాయి, రూ. 875 లక్షల విలువైన 13 పనులు పురోగతిలో ఉన్నాయి. రంగారెడ్డి డివిజన్‌కు మొత్తం రూ. 59,973 లక్షలు కేటాయించగా టియూఎఫ్ఐడీసీ ద్వారా రూ. 53,031.50 లక్షల విలువైన 380 పనులు క్లియర్ చేయబడ్డాయి. వీటిలో రూ. 16,677. 50 లక్షల విలువైన 149 పనులు పూర్తయ్యాయి. రూ. 12,757.20 లక్షల విలువైన 81 పనులు పురోగతిలో ఉన్నాయి. **అమృత్ 2.0 -అర్బన్ 2024 ప్యాకేజీ III: మెగా ప్రాజెక్టుల పురోగతి:** మార్చి 1, 2025న సమీక్షించిన ఒక ముఖ్యమైన ప్రాజెక్ట్ అమృత్ 2.0 - అర్బన్ 2024 ప్యాకేజీ III. ఈ ప్రాజెక్ట్ సంగారెడ్డి, రంగారెడ్డి, నిజామాబాద్, మహబూబ్‌నగర్ పిఎచ్ డివిజన్‌లలోని 42 (యూఎల్బీ)లలో నీటి సరఫరా ప్రాజెక్టులు, 02 యూఎల్బీ లలో మురుగునీటి ప్రాజెక్టులపై దృష్టి సారిస్తుంది. రూ. 1270. 60 కోట్ల అంచనా కాంట్రాక్టు విలువ (ఈసివి)తో కూడిన ఈ భారీ ప్రాజెక్టును ఎం/ఎస్. ఎంఈఐఎల్, హైదరాబాద్ అమలు చేస్తోంది. **ఈ ప్రాజెక్టుల పురోగతి ప్రస్తుతానికి ప్రారంభ దశలో ఉన్నప్పటికీ, స్థిరంగా సాగుతోంది:** కొడంగల్‌లో ఆర్సిసి, ఈఎల్సిఆర్లు పైప్‌లైన్‌లతో సహా నీటి సరఫరా ప్రాజెక్టులకు 3శాతం పురోగతి నమోదైంది. పరిగి తన నీటి సరఫరా ప్రాజెక్టులలో 10శాతం పురోగతిని సాధించింది. వికారాబాద్ 2శాతంపురోగతితో, ఆర్సిసి, ఈఎల్సిఆర్లు పైప్‌లైన్ పనులను చేపడుతోంది. తాండూర్ నీటి సరఫరా ప్రాజెక్ట్ 2 శాతం పురోగతిలో ఉంది. శంకర్‌పల్లి ప్రాజెక్ట్ 5 శాతం పురోగతిని చూపిస్తుంది. ఆమనగల్ 1 శాతం పురోగతిలో ఉంది, శంకుస్థాపన కోసం ఎదురుచూస్తోంది. కొత్తూరు 2 శాతం పురోగతితో ఒక ఈఎల్ఎస్ఆర్ కోసం మట్టిపనులు జరుగుతున్నాయి. షాద్‌నగర్ 5 శాతం పురోగతిని చూసింది. మేడ్చల్ నీటి సరఫరా ప్రాజెక్టులు 5 శాతం పురోగతిలో ఉన్నాయి. ఈ గణాంకాలు టియూఎఫ్ఐడిసి చల్లా నరసింహారెడ్డి సమర్థవంతమైన నాయకత్వంలో బలమైన ప్రణాళిక, అమలు పర్యవేక్షణను అందించిందని స్పష్టం చేస్తున్నాయి. ఆయన మొదటి సంవత్సరం నిరంతర వృద్ధి,అభివృద్ధికి పటిష్టమైన పునాది వేసింది. తెలంగాణ పౌరులకు అత్యవసర పట్టణ సౌకర్యాలను చేరువ చేసింది. రాబోయే సంవత్సరాల్లో కూడా ఆయన మార్గదర్శకత్వంలో ఇలాంటి ప్రభావవంతమైన ప్రగతిని ప్రజలు ఆశిస్తున్నారు.



# ఘనంగా ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ వేడుకలు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),జూలై7:** ఎమ్మార్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కురవి మండల కేంద్రంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడి ప్రశాంత్ మాదిగ, జిల్లా కార్యదర్శి కొర్ని సురేష్ మాదిగ నేతృత్వం వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ఎమ్మార్పీఎస్ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం జెండాకు సెల్యూట్ చేసి, సంస్థ పట్ల తమ నిబద్ధతను చాటుకున్నారు. ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి కోళ్ల శివ మాదిగ మాట్లాడుతూ...గత 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రస్థానం, సాధించిన విజయాలను గురించి ప్రజలకు వివరించారు. మాదిగల హక్కుల సాధనకు ఎమ్మార్పీఎస్ చేసిన కృషిని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి కోళ్ల శివ మాదిగ, జాతీయ ఉపాధ్యక్షులు ఏసీనేపల్లి అశోక్ మాదిగ, మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు శేషం కిరణ్ మాదిగ, మహబూబాబాద్ జిల్లా ఎంహెచ్పి పార్టీ అధ్యక్షులు పోలెపాక ఎల్లయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడి ప్రశాంత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కొర్ని సురేష్ మాదిగ, కురవి మండల అధ్యక్షులు వెంపటి శ్రీను మాదిగ లతో పాటు, కొర్ని రాంబాబు మాదిగ, వెంకటేశ్వర్లు మాదిగ, కొర్ని అనిల్ మాదిగ, కపిల్ దేవు మాదిగ, దొడ్డెల వినోద్ మాదిగ, కొర్ని సతీష్ మాదిగ, ఇరుగు నాగన్న మాదిగ, ఇరుగు రాకేష్ మాదిగ, పాల్వాయి దిలీప్ మాదిగ, అరుణ్ మాదిగ, మేడి ప్రవీణ్ మాదిగ, కొత్తపల్లి నవీన్ మాదిగ, రాజు మాదిగ, మేడి శ్రీను మాదిగ, మహబూబాబాద్ 6వ వార్డు సభ్యులు ఏర్పుల హుస్సేన్ మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు, మండల గ్రామ కార్యవర్గ సభ్యులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిగా మూడవసారి ఎన్నికైన నల్లు సుధాకర్ రెడ్డి



**తొలి అక్షరం/కురవి జూలై 07:** కురవి మండలం అయ్యగారి పెల్లి గ్రామానికి చెందిన నల్లు సుధాకర్ రెడ్డి యువజన రంగంలో రైతు సంఘంలో అనేక కీలకమైన బాధ్యతలు నిర్వర్తించి పార్టీ మండల కార్యదర్శిగా నియోజకవర్గ కార్యదర్శిగా పనిచేసే ఆత్మ కమిటీ చైర్మన్ గా విధులు నిర్వర్తిస్తూ జిల్లా సహాయ కార్యదర్శిగా మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, పేద కార్మిక వర్గాల హక్కుల కోసం నిరంతరం మరింత క్రియాశీలకంగా పనిచేస్తానని అన్నారు నా ఎన్నికకు సహకరించిన ప్రతి కార్యకర్తకు నాయకునికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు ఈ ఎన్నిక పట్ల నెల్లూరి నాగేశ్వరరావు కరణం రాజన్న మారగాని బాలకృష్ణ తురక రమేష్ బుర్ర సమ్మయ్య కన్న వెంకన్నలు హర్షం వ్యక్తం చేశారు.

# స్థానిక ఎన్నికలలో బీజేపీ గెలుపు ఖాయం...

- కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ మండలాధ్యక్షులతో బండి సంజయ్ భేటీ
- అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపు
- ఎన్నికల్లో గెలుపు బాధ్యతను భుజాన వేసుకోవాలని సూచన
- స్థానిక సంస్థల అభివృద్ధిలో కేంద్ర పాత్రను ఇంటింటా ప్రచారం చేయాలన్న సంజయ్
- నిధులివ్వకుండా పంచాయతీలకు చేస్తున్న అన్యాయంపై ఊరూరా చెప్పాలని బండి





**తొలి అక్షరం/కరీంనగర్,జూలై7:** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికల పోరుకు కమల దళం సై అంటోంది. రాబోయే పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకునేందుకు సిద్ధమైంది. అందులో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేందుకు అనుసరించాల్సని వ్యూహం, చేపట్టాల్సిన కార్యక్రమాలపై కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొద్దిసేపటి క్రితం కరీంనగర్ లోని రేకుర్తి రాజశ్రీ గార్డెన్ లో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పార్టీ మండలాధ్యక్షులతో అంతర్గత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపే వాళ్లెందరున్నారు? అని అడిగిన ప్రశ్నకు దాదాపు అందరూ ఎన్నికల్లో పోటీకి సిద్ధమని చేతులెత్తారు. ఈ నేపథ్యంలో వాళ్లను ఉద్దేశించి సంజయ్ ప్రసంగిస్తూ ఏమన్నారంటేస్థానిక సంస్థల్లో వాతావారణం బీజేపీకి అనుకూలంగా ఉంది. స్థానిక ఎన్నికల్లో పార్టీ హవా ఎంత ముఖ్యమో, ఆ పార్టీ నుండి పోటీ చేసే అభ్యర్థికి ఉన్న ఇమేజ్ కూడా అంతే ముఖ్యం. దీనిని ద్రుష్టిలో ఉంచుకని మీ పంచాయతీ, మండల, మున్సిపాలిటీల పరిధిలో వ్యక్తిగత ఓటు బ్యాంకు ఉన్న నాయకులంతా పోటీలో ఉండాలి. మిగిలిన వారంతా ఎన్నికల్లో పార్టీని గెలిపించే బాధ్యతను భుజాన వేసుకోవాలి. ఈ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకుందాం. ఆ కసితో నేను పనిచేస్తున్నా. మండలాధ్యక్షులు సైతం తమ తమ మండలాల పరిధిలో అత్యధిక సర్పంచ్, వార్డు కౌన్సిలర్ స్థానాలను గెలిపించే బాధ్యతను తీసుకోవాలి. అందుకు తగిన ప్రణాళికను రూపొందించుకుని ఎన్నికల రంగంలోకి దిగాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రధానంగా రెండు అంశాలను ప్రచారం చేయాలి. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో నిధులివ్వకుండా స్థానిక సంస్థలను ఏ విధంగా నీరుగార్చింది? అభివృద్ధి పనులు చేసిన సర్పంచులకు బిల్లులివ్వకుండా ద్రోహం చేసిందనే విషయంతోపాటు 19 నెలల కాంగ్రెస్ పాలనలో పంచాయతీలకు నిధులివ్వకుండా, కనీస అభివృద్ధి పనులు చేయకుండా ఏ విధంగా నష్టం చేకూరుస్తుందనే అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. దీంతోపాటు గత 11 ఏళ్లలో పంచాయతీలు అభివృద్ధి చెందాయంటే నరేంద్రమోదీ ఆధ్వర్యం లోని కేంద్రం ఇచ్చిన నిధులతోనే సాధ్యమైందనే అంశాన్ని ఇంటింటికీ తీసుకెళ్లాలి. రైతు వేదికలు, పల్లె ప్రకృతి వనాలు, సీసీ రోడ్లుసహా స్మశాన వాటికల నిర్మాణం దాకా కేంద్రం ఇచ్చిన నిధులతోనే నిర్మించారనే విషయాన్ని ఇంటింటికీ, గల్లీగల్లీకి తీసుకెళ్లాలి.